1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
శనివారం | 09 నవంబర్ 2024 | www.navatelangana.com

మెటర్నిటి ఆస్పత్రిని ప్రారంభించిన హరీష్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలో నూతనంగా అరుణోదయ డయాగ్నోస్టిక్స్ బ్యాక్‌సైడ్, సందీప్ చిల్డ్రన్స్ హాస్పిటల్ పక్కన శ్రీ మంజునాథ గాస్ట్రో - లివర్, మెటర్నిటీ ఆస్పత్రిని ఎమ్మెల్యే హరీష్ రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు గురువారెడ్డి, సిబ్బంది నవీన్, అనిల్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మెదక్ ఓడిఎఫ్‌కు వర్క్‌లోడ్ కల్పించాలి

సీపీఐఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-సంగారెడ్డి



దేశంలో 220 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు కుట్ర చేస్తున్నదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు తెలిపారు. 35 సంవత్సరాల చరిత్ర కలిగిన తెలుగు రాష్ట్రాల్లో గల ఏకైక మెదక్ ర్డినెన్సుఫ్యాక్టరీకి వర్క్‌లోడ్ లేకుండా చేసి సిక్ ఇండస్ట్రీ చేయాలని ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ చర్యను ఆయన తీవ్రంగా ఖండించారు. ఫ్యాక్టరీకి పూర్తిస్థాయిలో వర్క్‌లోడ్ కల్పించాలని డిమాండ్ చేశారు. మేనేజ్మెంట్ బాధ్యత తీసుకొని ఆ దిశగా మేనేజ్మెంట్ ప్రయత్నాలు కొనసాగించాలన్నారు. కార్మికులు చేస్తున్న పోరాటానికి సీపీఐ(ఎం) మద్దతు ఇస్తుందన్నారు.

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మెదక్ పూర్తిస్థాయిలో వర్క్‌లోడ్ కల్పించాలి



నవతెలంగాణ-కంది

మండలంలోని యెద్దుమైలరం గ్రామ శివారులోని ఒడిఎఫ్ మెదక్ పరిశ్రమలో పూర్తిస్థాయిలో వర్క్ లోడ్ కల్పించాలని ఓఎఫ్‌సీఈయూ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, నర్సింలు మాట్లాడుతూ 220 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేటీకరణ చేసి వర్క్ లోడ్ లేకుండా నిర్వీర్యం చేసి కార్పొరేట్ కంపెనీలకు అప్పచెప్పాలని చూస్తుందన్నారు. 35 సంవత్సరాల చరిత్ర కలిగిన తెలుగు రాష్ట్రాల్లో గల ఏకైక ఆర్డినెన్సుఫ్యాక్టరీ మెదక్‌కు వర్క్‌లోడ్ లేకుండా చేసి సిక్ ఇండస్ట్రీ చేయాలని ప్రభుత్వం, లోకల్ మేనేజ్మెంట్ యత్నిస్తుందన్నారు. ఈ చర్యను ఓఎఫ్ సిఈయు యూనియన్ ఖండిస్తూ ఫ్యాక్టరీకి పూర్తిస్థాయిలో వర్క్ లోడ్ కల్పించడం మేనేజ్మెంట్ బాధ్యత అని, ఆ దిశగా మేనేజ్మెంట్ ప్రయత్నాలు కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిచో కార్మికులందరిని ఐక్యం చేసి పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఓఎఫ్ సీఈయు యూనియన్ అధ్యక్షులు కార్యదర్శులతో పాటు ఆల్ ఇండియా నాయకులు, ఆఫీస్ బేరర్స్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ సబ్ కమిటీల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పంచాయతీ వర్కర్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి



నవతెలంగాణ-మునిపల్లి

గ్రామ పంచాయితీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ముందు కార్మికులు నిరసన తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ రామలింగంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు రమేష్ గౌడ్ మాట్లాడుతూ మునిపల్లి మండలంలో ఆయా గ్రామ గ్రామపంచాయతీ వర్కర్లను పర్మనెంట్ చేయాలని, మల్టీ పర్పస్ విధానం రద్దుచేసి అందరికీ ప్రభుత్వ గుర్తింపుకార్డు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, డ్రెస్, గ్లౌజులు, షూ, టార్చ్ లైట్, బెల్లం, కొబ్బరి నూనె తదితర వస్తువులు కార్మికులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని, దీనికి పూర్తి బాధ్యత అధికారులు, ప్రభుత్వమే వహించాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇమ్మానియేల్, రవి, దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీకి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థిని

నవతెలంగాణ-మునిపల్లి



మండలంలోని మునిపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని దివ్య ఎస్‌జిఎఫ్ అండర్ 14 రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మెదక్ డిఈఓ కృష్ణ, పిడి మన్సూర్ అహ్మద్, విద్యార్థిని దివ్యను అభినందించారు. శుక్రవారం జరుగుతున్న అండర్ 14 ఫుట్బాల్ పోటీలో మెరుగైన ప్రతిభ కనపరచాలని, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలన్నారు.

రూ.12.50 లక్షల విలువగల బంగారు ఆభరణాలు, మోటార్ సైకిల్ స్వాధీనం

డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి





నవతెలంగాణ-జహీరాబాద్

చోరికి గురైన రూ.12.50 లక్షల విలువ గల బంగారు ఆభరణాలను, దొంగతనానికి ఉపయోగించి మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నామని డీఎస్‌పీ రామోహ్మన్ రెడ్డి తెలిపారు. జహీరాబాద్. పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి దొంగతనం కేసు వివరాలను వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశాల మేరకు పట్టణంలోని పస్తపూర్ చౌరస్తా వద్ద పట్టణ ఎస్ఐ కాశినాథ్, చిరగ్‌పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డిలు సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా రెడ్ కలర్ పల్సర్ మోటార్ వాహనంపై ముగ్గురు వ్యక్తులు వస్తుండగా ఆపి వారిని పట్టుకొని విచారించారు. ముస్తాక్ హుస్సేన్(31), సిరిసిగి మహేష్ (21), గాజుల పవన్ రెడ్డి (24)లు ఆన్లైన్ ఆటలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. వారు దొంగతనాలు చేసి బంగారు ఆభరణాలు అమ్మి వచ్చిన డబ్బులతో ఆన్లైన్ గేములు ఆడేవారు. 5వ తేదీన పట్టణంలోని వెంకటేశ్వర కాలనిలో సయ్యద్ మొహమ్మద్ అలీ తన ఇంటికి తాళం వేసి వెళ్లగా, అ ఇంటి తాళం, బీరువా తాళం పగులగొట్టి బీరువాలోని బంగారు ఆభరణాలు దొంగతనం చేశామని నిందితులు అంగీకరించారు. చోరికి గురైన రూ..12.50 లక్షల విలువ గల ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దొంగతనం కేసును చేధించిన పోలీసులకు నగదు పారితోషికం ఇచ్చామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ సర్కిల్ ఇన్స్ పెక్టర్ శివలింగం, పట్టణ సబ్ ఇన్స్ పెక్టర్ కాశినాథ్, టు టౌన్ సబ్ ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది సయ్యద్ అస్లాం, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో..
మూడు ముక్కలాట





- ఎవరిది పై చెయ్యి
- సంగారెడ్డిలో దామోదర పట్టు
- సిద్దిపేటపై పొన్నం ఫోకస్
- ఉమ్మడి జిల్లా ఇంచార్జిగా కొండ సురేఖ
- ఎవరి అనుచరులు వారికే
- అక్కడక్కడ సీఎం రేవంత్‌రెడ్డి అనుచరులు

ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏ మంత్రిది పై చెయ్యి అనే చర్చ ఉంది. ముగ్గురు ముగ్గురే అన్నట్లుగా కనిపిస్తున్నా ఎవరో ఒక్కరే చక్రం తిప్పాలనేది వారి వ్యూహం. సీనియర్ మంత్రిగా ఉన్న దామోదర రాజనర్సింహ సంగారెడ్డిపై పట్టు కల్గి ఉన్నారు. మెదక్‌పై కూడా దృష్టి సారిస్తున్నారు. సిద్దిపేట సిగపై పొన్నం ప్రభాకర్ ఫోకస్ పెట్టారు. ఇక ఉమ్మడి జిల్లా ఇంచార్జీ మంత్రిగా కొండ సురేఖ పాగా వేస్తున్నారు. ఇలా ముగ్గురు మంత్రుల ప్రభావం కనిపిస్తున్నా సీఎం రేవంత్‌రెడ్డి అనుచరగణం సైతం రడీ అవుతోంది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

గత ప్రభుత్వంలో సీఎంగా కేసీఆర్, ఆర్థిక, ఆరోగ్య వంటి కీలక శాఖల మంత్రిగా తన్నీరు హరీశ్‌రావు ఉన్నారు. వారిద్దరు కూడా సిద్దిపేట జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన వారే అయినా అంతా హరీశ్‌రావు ఒక్కరే సింగిల్ హాండ్‌గా పార్టీని, ప్రభుత్వాన్ని నడిపారు. గతం తగహా అన్నట్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం పాత కథైంది. ఇక తాజా కథలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవరు కీలకం అన్నది పరిశీలిస్తే ఇప్పటి వరకు అంతా తానై నడుపుతున్న పరిస్థితి కనిపిస్తలేదు. ఉమ్మడి రాష్ట్రానికే ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన దామోదర రాజనర్సింహ ప్రస్తుతం వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నారు. ప్రభుత్వంలో సీనియర్ మంత్రే కాకుండా ఎస్సీ సామాజిక వర్గం నుంచి ఆయనే అగ్రజుడుగా ఉన్నారు. అయితే ఉమ్మడి మెదక్ జిల్లాను అంతా తానై నడుపుతున్న పరిస్థితి మాత్రం లేదనే చెప్పాలి. వరంగల్ జిల్లాకు చెందిన కొండా సురేఖ, కరీంనగర్‌కు చెందిన పొన్నం ప్రభాకర్ ఇద్దరు కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఒకరు మహిళా పవర్ ఫుల్ మంత్రిగా పేరొందిన వారు కాగా మరొకరు బీసీ సామాజిక వర్గంలో బలమైన నేతగా ఉన్నారు. వీరిద్దర్ని కాదని రాజనర్సింహ ఒక్కరే చక్రం తిప్పే పరిస్థితిలేదనే చర్చ రాజకీయ చట్రంలో వినిపిస్తుంది. పైగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డియే మూడు ముక్కలాటగా ఉండేట్లు చూస్తున్నారన్న అభిప్రాయమూ బలంగా ఉంది.

ఉమ్మడి జిల్లా ఇంఛార్జిగా కొండ సురేఖ

ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి పదవిలో ఉన్న వాళ్లను ఆయా జిల్లాలకు ఇంఛార్జిలుగా నియమించారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు వరంగల్‌కు చెందిన మంత్రి కొండా సురేఖను ఇంఛార్జి మంత్రిగా ప్రకటించారు. ఆమె దేవాదాయ, అటవీ శాఖలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. శాఖల పరంగా పవర్‌ఫుల్ కాకపోయినా ఆమెకు మాత్రం పవర్ ఫుల్ మంత్రిగా పేరుంది. స్వతంత్రంగా వ్యవహరించి అన్ని తానై నడిపే శక్తిసామర్థ్యాలున్నాయి. అందుకే సీఎం రేవంత్‌రెడ్డి మెదక్ ఉమ్మడి జిల్లాకు ఇంఛార్జిని చేశారంటున్నారు. మంత్రి సురేఖ తరచూ సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి మూడు జిల్లాల్లో పర్యటిస్తున్నారు. సమావేశాలు, సమీక్షలు, ప్రారంభోత్సవాల పేరిట అధికార యంత్రాంగంపై పట్టు పెంచుకుంటున్నారు. అదే విధంగా పటాన్‌చెరు, గజ్వేల్, సిద్దిపేట, నర్సాపూర్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేనందున అక్కడ పోటీ చేసిన ఓడిపోయిన ఇంచార్జీలకు ఇంఛార్జి మంత్రిగా హోదాలో అండగా నిలుస్తున్నారు. ముఖ్యంగా సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరు నీలం మధు లాంటి నాయకులకు ఆమె సపోర్టు లభిస్తుంది. సంగారెడ్డిలో మాత్రం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సతీమణి నిర్మలారెడ్డి కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్నందున ఇక్కడ మంత్రి సురేఖ పెద్దగా పట్టు పెంచుకునేలాలేరు. కీలక మంత్రిగా ఉన్న రాజనర్సింహనే అంతా తానై ఉమ్మడి జిల్లాను నడిపే పరిస్థితి లేకుండా ఇంఛార్జి మంత్రి వ్యవస్థ అడ్డుగా ఉందనే వాదన ఆయన అనుచరుల్లో ఉంది. పైగా రాజనర్సింహను మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా ఇంఛార్జిగా నియమించబడినందున ఆయన అక్కడ కీలకం కాలేక, ఇక్కడ ఉమ్మడి జిల్లాను సింగిల్ హాండ్‌గా నడపలేకపోతున్నారంటూ దామోదర శిభిరంలో గుసగుసలున్నాయి.

ఒక్కరై నడపడం రాజనర్సింహకు సాధ్యమేనా

గత ప్రభుత్వంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు ఉమ్మడి మెదక్ జిల్లాను ఒక్కరే నడిపారు. అదే తరహాలో ప్రస్తుత వైద్య,ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న దామోదర రాజనర్సింహ కూడా ఒక్కరే అంతా తానై నడపడం సాధ్యమేనా అనే చర్చ ఉంది. ఎందుకంటే ఆయన సీనియర్ మంత్రే కాక కీలక శాఖకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆందోల్, జహీరాబాద్, సంగారెడ్డి, నారాయణఖేడ్, పటాన్‌చెరు నియోజకవర్గాల్లోనే కాకుండా మెదక్, సిద్దిపేట జిల్లాల్లోనూ ఆయనే పెద్ద దిక్కు అన్నట్లుగా ప్రస్తుతం లేదు. సంగారెడ్డి నియోజకవర్గంలో జగ్గారెడ్డి, నిర్మలారెడ్డి, జహీరాబాద్‌లో ఎంపీ షెట్కర్, మాజీ మంత్రి చంద్రశేఖర్, నారాయణఖేడ్‌లో ఎమ్మెల్యే, ఎంపీలు స్వతంత్రంగానే వ్యవహరిస్తున్నారు. ఇక మెదక్‌లో ఎమ్మెల్యే రోహిత్‌రావు, నర్సాపూర్‌లో ఇంచార్జీ రాజిరెడ్డి సైతం దామోదర ముఖ్య అనుచరులుగా ఏమీ లేరు. ఇక సిద్దిపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో హుస్నాబాద్, సిద్దిపేటలో పొన్నం ప్రభాకర్, గజ్వేల్, దుబ్బాకలో కొండా సురేఖ ప్రభావం కనిపిస్తుంది. వైద్య, ఆరోగ్య శాఖ కాలకమైనది కావడంతో రాష్ట్ర స్థాయిలోనే ఎక్కువ సమయం కేటాయించాల్సి ఉండడంతో మూడు జిల్లాల్లో ఒక్కరుగానే నడిపే పరిస్థితిలేదనే వాదన ఆయన సన్నిహితుల్లో వ్యక్తమవుతోంది.

సిద్దిపేటపై పొన్నం ప్రభాకర్ ఫోకస్

హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెల్చి బీసీ, రవాణా శాఖ మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ పాత కరీంనగర్‌పై పట్టు కల్గి ఉన్నారు. అయినా సరే ఆయన నియోజకవర్గం సిద్దిపేట జిల్లాలో ఉన్నందున ఇక్కడ కూడా పోకస్ పెట్టి పనిచేస్తున్నారు. పలు అభివృద్ధి, అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. నామినేటెడ్ పదవుల్ని తన అనుచరులకే వచ్చేలా చూస్తున్నారు. కీలకమైన గ్రంథాయల చైర్మన్ పదవి ఇప్పించుకోగలిగారు. బీసీ మంత్రి కావడంతో రాష్ట్ర స్థాయిలోనూ గుర్తింపు ఉన్నందున ఆయన్ను సిద్దిపేట జిల్లాలో కాదనలేని పరిస్థితి ఉంది. బీసీ కుల గణన జరుగుతున్నందున రాబోయే కాలంలో ఆ వర్గానికి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచడం, ప్రభుత్వంలోనూ బీసీలకు అవకాశాలు పెరగడం వంటి పరిణామాల రీత్యా బీసీలంతా పొన్నం వైపు మొగ్గు చూపే అవకాశాల్లేకపోలేదు.

కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తానని చెబితే... ప్రజలు నవ్వుకుంటున్నారు

- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు
- 237 మందికి సిఎంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన హరీష్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట



రేవంత్ రెడ్డి కేసీఆర్ అన్నవాళ్లు చెరిపేస్తానని చెబితే ప్రజలు నవ్వుకుంటున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఎద్దేవా చేశారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 237 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను హరీశ్ రావు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు సిద్దిపేటలో 10 వేల కుటుంబాలకు రూ.35 కోట్లు సీఎంఆర్ఎఫ్ సాయం అందించామన్నారు. 10వ తరగతిలో మంచి ఫలితాలు రావాలని సొంత డబ్బుతో విద్యార్థులకు టిఫిన్ పెట్టించి, స్టడీ మెటీరియల్ అందించి, రాష్ట్రంలో ఫలితాలలో అగ్రగామిగా నిలిపామన్నారు. ఎల్వి ప్రసాద్ హాస్పిటల్ ఏర్పాటు చేసి ఎంతోమంది పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించగలిగామన్నారు. ఎగ్జిబిషన్ సొసైటీ ద్వారా బీఫార్మసీ కాలేజీని తీసుకువచ్చి ఇక్కడ విద్యార్థులకు బీఫార్మసీ విద్యను అందించామన్నారు. సత్య సాయి బాబా ట్రస్ట్ ద్వారా చిన్న పిల్లలకు గుండె శస్త్ర చికిత్స చేసే ఆసుపత్రిని ఏర్పాటు చేసుకున్నామన్నారు. గోదావరి జలాలను, రైల్వే లైన్ తీసుకువచ్చి దశాబ్దాల కలను నెరవేర్చుకున్నామన్నారు. పామాయిల్ సాగును కూడా ప్రోత్సహించామని, ఇప్పుడొచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేసి కేసీఆర్‌ను మర్చిపోయేలాగా చేస్తానని చెబుతున్నాడన్నారు. ఈ భూమి ఉన్నంతకాలం కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో ఉంటారని, దేశానికి స్వాతంత్రం తెచ్చిన గాంధీని, తెలంగాణకు స్వాతంత్రం తెచ్చిన కేసీఆర్‌ను ప్రజలు మర్చిపోరన్నారు. మూసి సుందరీకరణలో భాగంగా మంచినీళ్లను కూడా కేసీఆర్ కట్టిన కాళేశ్వరం నుంచి మూసికి తరలించుతామని సీఎం చెబుతున్నాడని, అసలు కేసీఆరే లేకపోతే తెలంగాణ వచ్చునా? తెలంగాణ రాకపోతే నువ్వు ముఖ్యమంత్రివి అయ్యేవాడివా? అని ప్రశ్నించారు. 11 నెలల పరిపాలనలో పేదవాళ్లకు ఒక్క ఇల్లు అయినా కట్టించావా రేవంత్ రెడ్డి? కూలగొట్టడం తప్ప కట్టే విధానం నీది కాదన్నారు.మూడుసార్లు రైతుబంధు ఇస్తానని ఒక్కసారి కూడా ఇవ్వలేదని, రెండు చీరలు ఇస్తానన్న రేవంత్ రెడ్డి ఒక్క చీర కూడా ఇవ్వలేదన్నారు. అవ్వ తాతలకు రూ.4 వేల పెన్షన్ ఇస్తానని ఉన్న రూ.2 వేల పెన్షన్ కూడా రెండు నెలలు ఎగ్గొట్టాడన్నారు. అదిలాబాద్ జిల్లాలో 15 రోజుల్లో నాలుగు గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదయ్యాయని, తీవ్రమైన ఫుడ్ పాయిజన్‌తో 90 మంది పిల్లలు హాస్పిటల్ పాలయ్యాంన్నారు. ఇద్దరు పిల్లలు వెంటిలేటర్‌లో ఉన్నారని, డయాలసిస్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజలను ప్రేమతో పొందే స్థానంలో రేవంత్ రెడ్డి లేడని, కానీ పోలీసులను పంపించి బెదిరించి ప్రభుత్వాన్ని నడిపే పరిస్థితిలో ఉన్నాడన్నారు. నువ్వు ఇచ్చిన హామీల అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని, నీ చేత హామీలను అమలు చేయిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

11వ పీఆర్సీ ప్రకారం వేతనం ఇవ్వాలి

పెరిగిన వేతనం కార్మికులకు అమలు చేయాలి

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. యాదగిరి

నవతెలంగాణ-సంగారెడ్డి



మున్సిపల్ కార్మికులకు 11వ పిఆర్సి ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని, పెరిగిన వేతనం కార్మికులందరికీ అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ మున్సిపల్‌లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులందరిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆలోపు 11వ పిఆర్సి ప్రకారం, కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల నిరంతరం శ్రమిస్తున్నా మున్సిపల్ సిబ్బంది అడుగడుగునా విపక్షతకు గురౌతున్నారన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించబోయే కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జీఓఆర్టి నెం.60, 63లలో నిర్ణయించిన విధంగా కేటగిరీల వారిగా వేతనాలను అమలు చేయాలన్నారు. మున్సిపాల్టీలలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పజెప్పాలనే నిర్ణయాలను ఉపసంహరించుకోవాలన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కొత్తగా నియమించుకున్న కార్మికులకు పాత కార్మికులతో సమానంగా వేతనాలు చెల్లించాలన్నారు. ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని, దహన సంస్కారాలకు రూ.30,000/-లు ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సువర్ణ, సంగమేశ్, సుగుణమ్మ, నర్సింలు, లక్ష్మీనారాయణ, యాదయ్య, నరసమ్మ, సంగీత, శశికళ, వేణు, యాదగిరి, రాజు, సంగమేశ్వర్, లక్ష్మీనారాయణ, నరసింహులు, యాదయ్య, రాజేశ్వర్, నాగరాజు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన సేవలకు చిరునామా పటాన్‌చెరు పెద్దాసుపత్రి

- ఆసుపత్రిలో ఆధునిక సౌకర్యాలతో రోగులకు కార్పొరేట్ వైద్యం
- ప్రతి సంవత్సరం1500కు పైగా ప్రసూతి ఆపరేషన్లు, డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు కృషి
- సేవల్లో దేశంలోనే ఏడవ స్థానంలో నిలవడం ప్రశంసనీయం
- త్వరలో రూ.1.5 కోట్లతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణం
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరేందిన పటాన్‌చెరు నియోజకవర్గ కేంద్రంలో గల టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నాణ్యమైన సేవలకు చిరునామాగా నిలుస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆసుపత్రిని ఆధునిక సౌకర్యాలతో ఆధునికరించడంతోపాటు, రోగులకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామని తెలిపారు. శుక్రవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆస్పత్రి ప్రాంగణంతో పాటు చుట్టుపక్కల శానిటేషన్ సరిగా చేయడం లేదని సంబంధిత కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంవో, వైద్యులు, సలహా సంఘం కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ఆరోగ్య శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో పటాన్‌చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి నాణ్యమైన సేవల విభాగంలో జాతీయస్థాయిలో ఏడవ స్థానం లభించడం పట్ల ఆసుపత్రి వైద్యులను, సిబ్బందిని అభినందించారు. అవార్డు రావడంలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరిని సన్మానించను న్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 1500కు పైగా ప్రసూతి ఆపరేషన్లు నిర్వహించడంతోపాటు, 2 లక్షలకు పైగా రోగులకు ఔట్ పేషెంట్ విభాగంలో సేవలు అందించడం గర్వనీయమన్నారు. అన్ని విభాగాల్లో 24 గంటల పాటు వైద్య సేవలు అందించడంతోపాటు, అన్ని రకాల ల్యాబ్ టెస్టులు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నెలకొన్న పలు సమస్యలను సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా ఆక్సిజన్ ప్లాంట్, జనరేటర్, మురుగునీటి సమస్య, పెయింటింగ్, నీటి సంపు మోటార్లు, లిఫ్ట్ ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం అందించే నిధులతోపాటు స్థానిక పరిశ్రమల సహకారంతో సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వీటితోపాటు అతి త్వరలో మరో అంబులెన్స్ కొనుగోలుకు నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తారని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సేవల్లో లోపం ఉండ కూడదని ఆదేశించారు. సౌకర్యాలు లేవంటూ రోగులను వేరే ఆసుపత్రులకు రిఫర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలోనే డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ అధికారి సంగారెడ్డి, ఆస్పత్రి సూపరిండెంట్ శ్రీనివాసరెడ్డి, ఆర్ఎంవో ప్రవీణ, కమిటీ సభ్యులు గాయత్రి పాండు, కంకర సీనయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి దామోదర్ రాజనర్సింహ

నవతెలంగాణ-రాయికోడ్



తెలంగాణ రైతుల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాటూర్ శివారులో గల చక్కెర కర్మాగారాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అందోల్, జహీరాబాద్, సంగారెడ్డి, నారాయణఖేడ్ పరిసర ప్రాంతాలలో నల్లరేగడి భూములలో రైతులు మంచి చెరుకును సాగు చేస్తున్నారని అన్నారు.జిల్లా రైతులకు ఇబ్బందులు కలగకుండా పరిశ్రమ ఏర్పాటు వల్ల రైతుల ముఖాలలో సంతోషాలు కనిపిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. అనంతరం పత్తి మిల్లును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సిద్దన్న పాటిల్, తాజా మాజీ జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ మండల సీనియర్ నాయకులు బసవరాజ్ పటేల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింలు, తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై నేటి నుంచి హైదరాబాద్ ఐఐటీలో సదస్సు

నవతెలంగాణ-కంది



మానసిక ఆరోగ్యం, తట్టుకునే శక్తి, శ్రేయస్సుతోపాటు సమీకృత విధానమే లక్ష్యంగా ఆరోగ్యంపై హైదరాబాద్ ఐఐటీ జాతీయ సదస్సును నిర్వహించారు. నవంబరు 9 నుంచి రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తారని ఐఐటి డైరెక్టర్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులకు సదస్సు గురించి పలు విషయాలను వెల్లడించారు. మానసిక ఆరోగ్యం, సమస్యలను తట్టుకునే శక్తి, శ్రేయస్సును ప్రోత్సహించే సమగ్ర విధానమే లక్ష్యంగా ఈ సదస్సు కొనసాగుతుందన్నారు. విద్యార్థులూ, అధ్యాపకుల మానసిక ఆరోగ్యానికి సముచిత ప్రాధాన్యం ఇచ్చేలా వ్యవస్థలను తీర్చిదిద్దడంలో ఉన్నత విద్యాసంస్థలకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కె. సంజయ్ మూర్తి ఈ సదస్సును ప్రారంభిస్తారని తెలిపారు. హైదరాబాద్ ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి, విద్యాశాఖ సంయుక్త కార్యదర్శి రీనా సోనోవాల్ కౌళి ఈ సదస్సులో పాల్గొంటారని తెలిపారు. మానసిక ఆరోగ్యం, శ్రేయస్సు ఆవశ్యకత, ప్రస్తుత ధోరణులపై మానసిక ఆరోగ్య నిపుణులు, విద్యార్థులు, అధ్యాపకులు చర్చిస్తారని తెలిపారు. సమగ్ర సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాలతోపాటు, మానసిక ఆరోగ్య పర్యవేక్షణ కోసం కృత్రిమ మేధను వినియోగించడం, విభిన్న కార్యక్రమాల ద్వారా విద్యాసంస్థల ప్రాంగణంలో సహృద్భావ వాతావరణాన్ని పెంపొందించడం, ముఖాముఖి కార్యక్రమాలతో కుటుంబాలని, కొత్త విద్యార్థులని భాగస్వాములను చేయడంపై సదస్సులు నిర్వహించి పలు అంశాలపై చర్చిస్తారన్నారని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళ కూలీలు మృతి

నవతెలంగాణ- రాయికోడ్



రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళ కూలీలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నల్లంపల్లి ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై నారాయణ తెలిపిన వివరాల ప్రకారం జహీరాబాద్ భరత్ నగర్ కు చెందిన మహిళా కూలీలు లాల్ బీ (30), నరసమ్మ (45)లు పత్తి కూలి పనులు ముగించుకొని ఆటోరిక్షాలో స్వగ్రామం వెళ్తుండగా ట్రాక్టర్ ఢీకొనడంతో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ మేరకుకేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
2
శనివారం | 09 నవంబర్ 2024 | www.navatelangana.com

పంట కోత అనంతరం మట్టి పరీక్ష చేసుకోవాలి

నవతెలంగాణ-జహీరాబాద్



పంట కోత అనంతరం మట్టి పరీక్షలు చేయించుకోవాలని కేవీకే శాస్త్రవేత్త ఈ స్వామి అన్నారు. శుక్రవారం మొగుడంపల్లి మండలం గౌడగార్పల్లి గ్రామ రైతులకు భూసారా పరీక్షలు, లింగాకర్షణ బుట్టల ప్రదర్శన పైన డీడీయస్- కేవీకే భూసార పరీక్ష నిపుణులు ఈ. స్వామి అవగాహన కల్పించారు. నాలుగు నెలల గ్రామీణ వ్యవసాయ పని అనుభవ శిక్షణ కార్యక్రమంలో భాగంగా మల్లారెడ్డి వ్యవసాయ యూనివర్సిటీ నుంచి వచ్చిన విద్యార్థినిల చేత అవగాహన కల్పించారు. భూసారా పరీక్ష ప్రాముఖ్యత, పంటల పైన ఉదజని సూచిక ప్రభావం, సేంద్రీయ కార్బనా వినియోగం, పంటలకు అవసరమైన పోషకాల విలువల గురించి వివరించారు. అనంతరం విద్యార్థినిలతో రైతులకు అర్థమయ్యే విధంగా పొలం నుంచి మట్టి నమూనా సేకరించే విధానం, కంది పంటలో వచ్చే శనగ పచ్చ పురుగు నివారణలో బాగంగా లింగాకారక్షణ బుట్టల ప్రదర్శన వలన పురుగు ఏ విధంగా నివారించవచ్చునో రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో 18 మంది విధార్థినిలు రైతులు నారాయణ, రాజు, ప్రశాంత్, సిద్ధప్ప, రాములు, చంద్రశేఖర్, అనంతరెడ్డి, సిద్దన్న తదితరులు పాల్గొన్నారు.

డీడీఎస్, కేవీకే ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం

నవతెలంగాణ-జహీరాబాద్



పశు సంవర్ధక శాఖ, డీడీ ఎస్, కృషి విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో ఖాసీంపూర్ గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 40 పాడి, పశువులకు ఆరోగ్య పరీక్షలు చేసి ఉచితగా మందులు అందించారు. గాలి కుంటూ వ్యాధి నిరోధక టీకాలు వేయించారు. పశు వైద్యులు డాక్టర్.అజింక్యా మాట్లాడుతూ లింగ నిర్ధారిత వీర్యంతో కృతిమ గర్భధారణ చేయించడం వల్ల ఆడ దూడలు పుట్టేలా చేసి పశువుల సంఖ్య పెరిగి పశు పోషణ లాభదాయకగా మారుతుందన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం పశు పోషణ శాస్త్రవేత్త డాక్టర్. కైలాష్ మాట్లాడుతూ పశు పోషణలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకొని మేలు జాతి దూడల పెంపకం ద్వారా పాడి రైతులు ఆదాయం పొందాలన్నారు. ఇలాంటి పశు వైద్య శిబిరాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజయ్య, ఖాదర్, వెంకట్, మోబిన్, గోపాల మిత్రా భాస్కర్, అంజయ్యలు, 30 మంది పాడి రైతులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పటాన్ చెరు



కోట్లాది మంది రాష్ట్ర ప్రజల గొంతుక, పేదల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి సీఎంకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాపాలనలో ప్రజలకు పేదలకు లబ్ధి చేకూరి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. రైతులు, విద్యార్థులకు విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగాలతో గొప్ప ప్రణాళికలతో సీఎం రేవంతర్ రెడ్డి ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ గాయత్రి పాండు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, టీపీసీసీ మాజీ కార్యదర్శి మతీన్, మాజీ సర్పంచ్, సంజీవ రెడ్డి, పాల్గొన్నారు.

నవతెలంగాణ-జహీరాబాద్



అట్టడుగు వర్గాల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సీఎం జన్మదినం సందర్భంగా పట్టణంలోని ఐబి గెస్ట్ హౌస్ ఇందిరా గాంధీ విగ్రహం వద్ద మాజీ మంత్రి, జహీరాబాద్ ఇన్‌చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, మిఠాయిలు, పంచిపెట్టారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షుడు కండెం నర్సింహులు, మక్సుద్‌లు, రామలింగారెడ్డి, మోయిస్, వాజిద్ అయూబ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వివాహా వేడుకల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మన్

నవతెలంగాణ-జహీరాబాద్



హైదరాబాద్ కొంపల్లిలోని పి.యస్.ఆర్.కన్వెన్షన్‌లో శుక్రవారం జరిగిన న్యాల్‌కల్ మండలం చికుర్తి గ్రామం పి.గోపాల్ రెడ్డి కుమారుని వివాహా వేడుకల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం పాల్గొన్నారు. నూతన వధు,వరులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహా వేడుకల్లో మాజీ యంపీపీ ఆడివిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు జనార్దన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మదుసుధన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శశికిరణ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేను పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-పట్‌పల్లి



మండల పరిధిలోని మేడికుంద గ్రామంలో కొనసాగుతున్న ఇంటింటి సమగ్ర సర్వే తీరును పరిశీలించారు. కాలనీలో ప్రతి ఇంటి వద్దకు చేరుకొని ఇంటి యజమాని వివరాలతో పాటు కుటుంబ సభ్యుల వివరాలను కూడా క్లుప్తంగా నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం అదే గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ చేశారు. సమయానుకూలంగా సెంటర్లను తెరుచుకోవాలన్నారు. ఆమె వెంట ఎంపీఓ కాజా నజీరుద్దీన్, కార్యదర్శి చరణ్, పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్డిఓ

నవతెలంగాణ-చౌటకూర్



మండల కేంద్రంలోని వరి కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆందోల్ ఆర్డీవో పాండు తనిఖీ చేశారు. ధాన్యాన్ని తూకం వేయగానే ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అధికారులకు సూచించారు. తేమ శాతాన్ని పరిశీలించి, బస్తా బరువును పరిశీలించారు. అదేవిధంగా రైతులు వరి ధాన్యాన్ని హైవే రోడ్డు పైన ఆరబెట్టకుండా చూడాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు. హైవే రోడ్డుపై వరి ధాన్యాన్ని ఆరబెడితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని రైతులను హెచ్చరించారు. చౌటకూర్ మండల తహసీల్దార్ కిరణ్, ఆర్ఐ రాజు, సెంటర్ నిర్వాహకులు నాగరాజు, గ్రామ రైతులు, పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్



ఆపదలో ఉన్నవారికి సీఎంఆర్‌ఎఫ్ ఒక వరంలా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ సర్పంచ్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు విఠల్ రెడ్డి, దిగ్వాల్ గ్రామానికి చెందిన లబ్దిదారుడు శ్రీకాంత్‌కు రూ.27,000లు అందజేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే మాణిక్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

గృహ ప్రవేశం కార్యక్రమంలో మాజీ టీఎస్ఐడీసీ చైర్మన్

నవతెలంగాణ-జహీరాబాద్



న్యాల్కల్ మండల్ న్యామతాబాద్ గ్రామానికి చెందిన అప్పారావు పాటిల్ జహీరాబాద్ పట్టణంలోని వీఆర్‌ఎల్ ట్రాన్స్‌పోర్టు పక్కన నూతనంగా గృహాన్ని నిర్మించి శుకక్రవారం గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టీఎస్ఐడీసీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ పాల్గొని అప్పారావు పాటిల్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ పటేల్, డాక్టర్ శరణప్ప, తాజా మాజీ సర్పంచులు మల్ రెడ్డి, ఆమీర్, మైపాల్, రాజు, మొహమ్మద్ మోయిన్ నవీద్, గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కల్వ సుజాతను సత్కరించిన నిర్మల జగ్గారెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి



ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌గా శుక్రవారం హైదరాబాదులో ప్రమాణ స్వీకారం చేసిన కల్వ సుజాత ను టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోపాజి అనంతకృష్ణలు సత్కరించారు. సుజాతకు జ్ఞాపికను అందజే శుభాకాంక్షలు తెలిపారు.

వడ్ల కొనుగోలు కేంద్రం పరిశీలన

జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్

నవతెలంగాణ-గుమ్మడిదల



గుమ్మడిదల మండల పరిధిలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తీసుకువచ్చిన సన్నరకం వడ్లను ఏ గ్రేడ్ బి గ్రేడ్ ఎలా గుర్తించాలో సంబంధిత అధికారులతో పాటు హమాలీలకు సూచించారు . వడ్లు తీసుకువచ్చేటప్పుడే రైతులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ తాలు లేకుండా శుభ్రపరచుకొని తీసుకువస్తే వెంటనే తూకం వేసుకుంటారని సూచించారు. ఏవోడీ శ్రీనివాస్ రావు, ఏఈఓలు నికిత, ప్రణవి మౌనిక, రైతులు, తదితరులున్నారు.

పిల్లల పండుగకు ముస్తాబైన జహీరాబాద్



- పిల్లల జీవనశైలిలో మార్పు తీసుకురావడమే లక్ష్యం
- పండుగ నిర్వాహకురాలు డాక్టర్ దంపతులు

నవతెలంగాణ-జహీరాబాద్

ఆదర్శ డాక్టర్ దంపతుల లక్ష్యమే సపరేటు. పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో సేవలు అందించడంతోపాటు తమకు ఉన్న ఆదాయంలో సాధ్యమైనంత వరకు సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు వారు చేస్తున్న కృషి అమోఘం. జహీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ సెంటర్లలో నిరుపేద చిన్నారులను గుర్తించి, వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషి ఎంతో ఆదరణ పొందుతుంది. వివిధ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నైపుణ్య శిక్షణ తరగతులను నిర్వహించి వారికి వివిధ కళాశాలలో చేర్పించే లక్ష్యాన్ని కూడా తీసుకొని డాక్టర్ దంపతులు చేస్తున్న లక్ష్యం అందరిని ఆకట్టుకుంటుంది. జహీరాబాద్ పిల్లల పండగ సందర్భంగా డాక్టర్ కే శివ బాబు, ఏ విజయలక్ష్మి దంపతులు చేపడుతున్న పిల్లల పండగ నిర్వాహణ కోసం జహీరాబాద్ పట్టణం ముస్తాబయింది. చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు డాక్టర్ దంపతులు గత మూడు పర్యాయాలుగా చేస్తున్న పిల్లల పండుగ కార్యక్రమానికి వివిధ జిల్లాల నుంచి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబరుస్తున్నారు. ఈ సంవత్సరం పిల్లల పండుగలో హైదరాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలలోని పటాన్చెరు జహీరాబాద్, సదాశివపేట, సంగారెడ్డిలతో వివిధ పట్టణాలకు చెందిన 68 పాఠశాలల నుంచి 2500 మంది విద్యార్థులు వివిధ కళారూపాలను ప్రదర్శించేందుకు రిజిస్టర్ చేసుకున్నారు. ఈ సారి పిల్లల పండగలో 30 రకాల కార్యక్రమాలు డాన్స్, డ్రాయింగ్, స్టోరీ టెల్లింగ్, స్టోరీ రైటింగ్, క్లాసికల్ డాన్స్, ఫోక్ డాన్స్, ఫ్యాన్సీ డ్రెస్సెస్, మోనో యాక్షన్, బెస్ట్ ఫ్రం వేస్ట, మట్టి బొమ్మల తయారీ, స్పెల్ బీ, మ్యూజికల్ డాన్స్, కోలాటం లఘుచిత్ర సమీక్ష, ముచ్చటగా మూడు నిమిషాలు లాంటి ప్రదర్శనలు నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ప్రతి విద్యార్థికి పార్టిసిపేషన్ ధృవపత్రంతోపటు

ప్రతిభను కనబరిచిన వారికి సర్టిఫికెట్, మెమొంటో అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వివిధ పోటీల్లో పాల్గొనే వారిని మూడు విభాగాలుగా విభజించారు. ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు సబ్ జూనియర్స్, ఆరు నుంచి ఏడు వరకు జూనియర్స్, ఎనిమిది నుంచి పదవ తరగతి వరకు సీనియర్స్‌గా విభజించి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2022 సంవత్సరంలో జహీరాబాద్ లో పిల్లల పండగ కార్యక్రమం ప్రారంభమైంది. ఆదర్శ పాఠశాలలో రెండు పర్యాయాలు నిర్వహించారు. మొదటి సంవత్సరం 56 పాఠశాల నుంచి విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా, రెండవ సంవత్సరం 2023లో 70 పాఠశాలలు, ప్రస్తుత సంవత్సరం 70కి పైగా పాఠశాలలు రిజిస్ట్రేషన్ తేదీ పూర్తయ్యే వరకు అవుతాయని వారు తెలిపారు. పిల్లల పండగ నిర్వహణకు 1000 వాల్ పోస్టర్లు, 100 బ్యానర్లు 4 వేల కరపత్రాలను ప్రింట్ చేసి పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఉచిత రిజిస్ట్రేషన్

వివిధ పోటీల్లో పాల్గొనే విద్యార్థిని విద్యార్థుల వద్ద ఏ విధమైన ఫీజులు కానీ రుసుము కాని వసూలు చేయడం లేదు. విద్యార్థులకు ఆయా పాఠశాల ఉపాధ్యాయులకు నిర్వాహకులు భోజన సౌకర్యాలను సైతం కల్పిస్తారు.

మార్పు తీసుకువచ్చేందుకు తమ ప్రయత్నం

నేడు కార్పొరేట్ విద్యా విధానం వచ్చిన అనంతరం విద్యార్థుల్లో శారీరక శ్రమ లేకుండా పోయింది వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఎక్కడ కూడా కృషి జరగడం లేదని నిర్వాహకులు డాక్టర్ ఏ శివ బాబు, కే విజయలక్ష్మిలు తెలిపారు. విద్యార్థులు పాఠశాల నుంచి వచ్చిన అనంతరం టీవీలు మొబైల్ ఫోన్లకు అంకితమై వారి మెదస్సులో ఉన్న పరిజ్ఞానాన్ని వినియోగించుకోలేకపోతున్నారన్నారు అలాంటివారికి తాము జహీరాబాద్ శ్రామిక విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పిల్లల పండగతో పాటు బాలల దినోత్సవం సందర్భంగా వారం రోజుల పాటు వివిధ రకాల పోటీలు కార్యక్రమాలు నిర్వహించి వారి ప్రతిభను గుర్తించనున్నట్లు తెలిపారు. ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. బెస్ట్ ఫ్రం వేస్ట్ నుంచి గత రెండు పర్యాయాలుగా విద్యార్థులు తయారు చేసిన వివిధ పరికరాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయ ని, వారిలో దాగి ఉన్న శాస్త్రీయ దృక్పథాన్ని బయటకు తీసుకువచ్చేందుకు పిల్లల పండుగ ఉపయోగపడుతుందని భావిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం సమ్మర్ క్యాంప్ నందు నియోజకవర్గంలోని మెజారిటీ గ్రామాల్లో ఉచితంగా విద్యార్థులకు మట్టితో బొమ్మల తయారీతోపాటు టైలరింగ్ వివిధ రకాల ఆటలతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కూడా విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి ఎంతో స్పందన వస్తుందన్నారు. ఇదే తమకు కావలసిన గుర్తింపు అని అన్నారు. వివిధ పోటీల్లో విద్యార్థులు పోటీపడి తమ కలను, ప్రతిభను ప్రదర్శించేందుకు చేస్తున్న కృషి చూస్తుంటే ఆ విద్యార్థులు రాబోవు రోజుల్లో శాస్త్రవేత్తలుగా వివిధ రంగాల్లో రాణించి దేశానికి, రాష్ట్రానికి, జహీరాబాద్ నియోజకవర్గానికి మంచి గుర్తింపు తీసుకు వస్తారని భావిస్తున్నామన్నారు.

పిల్లల పండుగ ఏర్పాట్లను పరిశీలించిన రామ్‌చందర్ బృందం



జహీరాబాద్ పట్టణంలోని ఆర్‌ఎల్ఆర్ పాఠశాలలో ఈ నెల 10వ తేదిన ఏర్పాటు చేయనున్న పిల్ల ల పండుగ ఏర్పాట్లను కమిటీ కార్యదర్శి బి.రామచందర్ సమీక్షించారు. వివిధ విభాగాలకు చెందిన నిర్వాహకులకు ఎవరు ఏప ఏర్పాట్లు చేయాలని విషయాలను తెలియజేశారు. పండగ రెండు రోజులు ఉన్నందున ముమ్మరంగా ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఏ విధమైన లోపాలు జరగకుండా విద్యార్థులకు ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

పంట నష్టపరిహారం నమోదులో వ్యవసాయ అధికారుల చేతివాటం...!

- జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన భూచనెల్లి గ్రామస్తులు

నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలో అతివృష్టి కారణంగా పంట నష్టపోయిన రైతుల రికార్డులు నమోదు చేయడంలో వ్యవసాయ శాఖ అధికారులు చేతివాటం ప్రదర్శించారన్న ఆరోపణలు ముమ్మరంగా ఉన్నాయి. బూచి నెల్లి గ్రామానికి చెందిన పంట నష్టపోయిన రైతులకు కాకుండా కనీసం పంట వేయని రైతులకు సైతం నష్టపరిహారం రావడంతో ఆ గ్రామానికి చెందిన రైతులు మూకుమ్మడిగా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి గ్రామంలో వ్యవసాయ దారులకు సూచనలు సలహాలు వారి పంటల నమోదుకు రికార్డులు చేసేందుకు ఏఈఓలను ఏర్పాటు చేసింది. సిబ్బంది, సక్రమంగా విధులు నిర్వహిం చకపోవడంతో ఈ అవకతవకలు జరుగుతున్నాయి. మండలంలోని భూచనెల్లి గ్రామంలో మెజారిటీ పంట వేయని రైతులకు నష్టపరిహారం రావడంతో ఆ గ్రామంలోని రైతులంతా ఆవక్కాయ్యారు. ఎవరికైతే నిజంగా పంట నష్టం చెందిందో వారికి మాత్రం డబ్బులు రాకుండా కనీసం పంట వేయని వారికి డబ్బులు రావడం పట్ల గ్రామానికి చెందిన రైతులు అభ్యంతర వ్యక్తం చేస్తూ వ్యవసాయ శాఖ అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వ్యవసాయ శాఖలో కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు ఉన్న అధికారులు నామ్కే వాస్తేగా ప్రభుత్వం కేటాయిస్తున్న విధులను నిర్వహిస్తూ కాలయాపన చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి పట్టణ ప్రాంతాల్లో ఉండకుండా చాలామంది అధికారులు సంగారెడ్డి జిల్లా కేంద్రం నుంచి రోజువారీగా వస్తు విధులు నిర్వహిస్తున్నారు. విధులు నిర్వహిస్తున్న చోటనే ఉండాలన్న నిబంధనలను అధికారులు పాటించడం లేదన్న ఆరోపణలు సైతం ఉన్నాయి. దీంతో గ్రామాల్లో కొంతమంది రైతులను తమకు అనుకూలంగా మలుచుకొని వారితో ఫోన్ల ద్వారా సమాచారాన్ని తెలుసు కొని జిల్లా అధికారులకు సమాచారాన్ని పంపుతున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా వ్యవసాయ శాఖలో జరుగుతున్న అవినీతిపై అధికారులు విచారణ చేపట్టి చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై మాజీ సర్పంచ్ గ్రామ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నా రన్నారు. అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఏవో లావణ్య వివరణ

భూచనెల్లి గ్రామం నుంచి ఫిర్యాదు అందిన మాట మాత్రం వాస్తవమే. ఈ విషయమై ఏడీఏ విచారణ జరుపుతున్నారని ఏవో లావణ్య తెలిపారు.

ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణలో ప్రజా పాలన

- ప్రజల మద్దతుతో మూసీ పునరుజ్జీవం

నవతెలంగాణ-పటాన్‌చెరు



గత పదేళ్ల నుంచి పాలకులచే నిర్లక్ష్యం చేయబడ్డ తెలంగాణను అభివృద్ధి వైపు నడిపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం గొప్పదని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని జుబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛమిచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తూ తెలంగాణ సంక్షేమం అభివృద్ధికి పాటుపడుతున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. గత పాలకులచే నిర్లక్ష్యం చేయబడ్డ రంగాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన ఒక్కొక్క హామీని నెరవేర్చి తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమంతో పాటు అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నాడని తెలిపా రు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి, అభివృద్ధికి పర్యాద పదంగా పాలన కొనసాగి స్తున్న రేవంత్ సర్కారుకు ప్రజల్లో విశేషమైన ఆదరణ లభిస్తుందన్నారు. ప్రజల మద్దతుతోనే మూసి ప్రక్షాళనకు సీఎం రేవంత్ రెడ్డి ముందడుగు వేస్తున్నారని స్పష్టం చేశారు. తెలంగాణ యావత్ ప్రజానీకం ఆశీస్సులతో మూసి పునరుద్ధరణ పక్క సక్సెస్ అవుతుందనే నమ్మకాన్ని నీలం మధు ఆశాభావం వ్యక్తం చేశారు.

పాఠశాల అభివృద్ధికి ప్రవాస భారతీయుల సేవలు ప్రశంసనీయం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు



తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం ప్రవాస భారతీయులు సంపూర్ణ సహకారం అందించడం ప్రశంసనీయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణానికి చెందిన ప్రవాస భారతీయులు ఆనంద్ గౌడ్, వెంకటేష్ గౌడ్ అన్నదమ్ములు గత 30 సంవత్సరాలుగా అమెరికాలో నివసిస్తూ తాము చదువుకున్న పటాన్‌చెరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన వ్యాసరచన ఉపన్యాస పోటీల విజేతల బహుమతుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధికి ఆనంద్ గౌడ్, వెంకటేష్ గౌడ్ అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. గత మూడు సంవత్సరాలుగా పాఠశాలలో వృత్తి నైపుణ్య శిక్షకురాలు, ప్రత్యేక ఉపాధ్యాయురాలు, స్కావెంజర్లకు సంబంధించిన జీతభత్యాలు అందించడంతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేందుకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులోనూ పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని ఆయన వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్పందన, ప్రభాస్ భారతీయులు వెంకటేష్ గౌడ్, ఆనంద్ గౌడ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య భగవాన్ దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన

- పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- దేశంలోనే అత్యంత భారీ స్థాయిలో సూర్య దేవాలయం నిర్మాణం
- ఛట్ పూజ ఉపవాస దీక్షల ముగింపు



నవతెలంగాణ-పటాన్ చెరు

ఉత్తర భారతీయుల సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, గతంలో ఇచ్చిన హామీ మేరకు రెండు కోట్ల రూపాయల సొంత నిధులతో పటాన్‌చెరు సాకి చెరువు కట్టపైన అత్యంత సుందరంగా అన్ని సౌకర్యాలతో సూర్య భగవాన్ దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఉత్తర భారతీయులు సూర్య భగవానుడిని ఆరాధిస్తూ నిర్వహించే చట్ పూజ ఉపవాస దీక్షల ముగింపు సందర్భంగా పట్టణంలోని సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్య భగవానుడి దేవాలయం నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా పటాన్‌చెరు ప్రాంతం నిలుస్తోందని తెలిపారు. నియోజకవర్గంలో నివసిస్తున్న ఉత్తర భారతీయుల సంక్షేమానికి ఆర్థిక అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో తగు ప్రాధాన్యత అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ కుమార్, గూడెం విక్రం రెడ్డి, పృథ్వీ రాజ్, శ్రీధర్ చారి, సందీప్ శా, కిషన్, సంజయ్ సింగ్, ఉత్తర భారతీయులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే చింత ప్రభాకర్

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, తడిసి న ధాన్యంతో పాటు ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లా డుతూ గత ప్రభుత్వం సీజన్ ప్రారంభానికి ముందే కొనుగో లు కేంద్రాలు ఏర్పాటు చేసి వెంట వెంటనే రైతుల ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విష యంలో ఆలస్యం చేయడం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. సంగారెడ్డి నియోజక వర్గంలో మొత్తం 16 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభు త్వం ప్రకటించింది...కానీ.. ఏ ఒక్క కొనుగోలు కేంద్రంలో నూ వేగవంతంగా ధాన్యం కొనుగోలు జరగడం లేదు అధికా రులు దృష్టి పెట్టాలన్నారు. సరైన ఏర్పాట్లు లేక ధాన్యం తడు స్తోందన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పిన అది అమలు కాకా రైతులు నష్టపోతు న్నారు.మరో రెండు రోజుల్లో వర్ష సూచన ఉన్నట్లు వాతావ రణ శాఖ వెల్లడించింది. జిల్లాలో ధాన్యం తడవకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. రైతు రుణమాఫీ సంగతి కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిందన్నారు. పూర్తి స్థాయి లో రైతు రుణమాఫీ అయ్యేవరకు రైతుల పక్షణ పోరాటం చేస్తామని తెలిపారు.

శివానగర్ నూతన బస్ సర్వీస్ ప్రారంభం

నవతెలంగాణ-జిన్నారం



జిన్నారం మండలంలోని పలు గ్రామాల ప్రజల రవాణా సౌకర్యార్థమై సికింద్రాబాద్ జిన్నారం శివానగర్ టీఎస్ఆర్‌టీసీ నూతన బస్ సర్వీస్‌ను ప్రారంభించింది. స్థానిక నాయకులు శుక్రవారం మండల కేంద్రమైన జిన్నారంతో పాటు వావిలాల గ్రామాల్లో ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. గత కొంతకాలంగా సమయానికి సరైన బస్సు సర్వీసులు లేక ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిని గమనించి జిన్నారం మండల పరిషత్ మాజీ అధ్యక్షులు రవీందర్ గౌడ్ జీడిమెట్ల డిపో అధికారులతో చర్చించి జిన్నారం శివనగర్ సికింద్రాబాద్ నూతన బస్ సర్వీసును ఏర్పాటు చేసేందుకు కృషి చేశారు. ఉదయం మధ్యాహ్నం సాయంత్రం వేళల్లో తిరిగే ఈ నూతన బస్ సర్వీస్ ద్వారా జిన్నారం శివానగర్, సోలక్పల్లి, ఊట్ల, రాళ్లకత్వ, దాది గూడెం, కొడకంచి చౌరస్తా నల్తూరు చౌరస్తా లక్ష్మీపతి గూడెం చౌదరి గూడెం వావిలాల గడ్డపోతారం, గాగిల్లాపూర్ తదితర గ్రామాల వాసులకు రవాణా సౌకర్యానికి అనుకూలంగా ఉంటుందని పలువురు ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యనగండ్ల నరేందర్ గౌడ్, నాయకులు వల్సాటి భాస్కర్, కోటేష్ గౌడ్ , మాజీ సర్పంచ్ గోకర్ జనార్దన్ గౌడ్, గొర్ల శ్రీనివాస్ యాదవ్, గుర్రాల అనంతగిరి యాదవ్, హరి శంకర్ గౌడ్, కరుణాకర్,మాజీ వార్డు సభ్యులు యువజన కాంగ్రెస్ నాయకులు, యువకులు ఆర్టీసీ ఉద్యోగులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

కులగణన సర్వేలో ముదిరాజ్ అని రాయించాలి

- అందోల్ మండల ముదిరాజ్ అధ్యక్షులు గంగాధర్ ముదిరాజ్

నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగనన సర్వేలో ముదిరాజ్ కులస్తులు తమ పేరు పక్కకు ముదిరాజ్ అని రాయించుకోవాలని అందోల్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తెనుగు గంగాధర్ అన్నారు. శుక్రవారం అందోల్ మండలములోని అన్ని గ్రామాలలో పర్యటించి, ఆయా గ్రామాల ముదిరాజు బంధువులను కలిసి ఈ విషయాన్ని వివరించినట్లు ఆయన తెలిపారు. వృత్తి కాలం దగ్గర కూడా చేపలు పట్టే వారమని రాయించు కోవాలని ఆయన సూచించారు. ఆయా గ్రామాలలోని ముదిరాజ్ సంఘం కార్యవర్గ సభ్యులు ఈ విషయాలు పొందుపరిచేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాదులాపూర్ గ్రామ అధ్యక్షులు చెన్నయ్య ముదిరాజ్, నాయకులు తెనుగు అనిల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ తహసిల్దార్‌గా హరిచంద్ర ప్రసాద్

నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్ పూర్ మండల డిప్యూటీ తహసీల్దారుగా హరిచంద్ర ప్రసాద్ బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా హరిచంద్రప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజల రెవిన్యూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రజలు ఎటువంటి సమస్యలు ఉన్నా తన ను సంప్రదించాలని సూచించారు. పనిపట్ల అంకితభావంతో విధులు నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది నూతన డిప్యూటీ తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.



ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-జహీరాబాద్



అన్ని వర్గాలను సమాన దృక్పథంతో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరెన్నో జన్మదినం జరుపుకోవాలని సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా రంజోల్ గ్రామంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో, జహీరాబాద్ ఆదర్శనగర్ కాలనీ గెస్ట్ హౌస్‌లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, కోహీర్ మండల అధ్యక్షులు రాంలింగారెడ్డి, సిడిసి చైర్మన్ ముబీన్, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సోసైటి చైర్మన్‌లు, మాజీ యంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, యన్‌యస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రానికి చెందిన పారిశుద్ధ కార్మికులకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని పారిశుద్ధ కార్మికులకు, ఆశా వర్కర్లకు, దుస్తులను అందజేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు గ్రామాలను పారిశుద్ధంగా చేయడంలో ముందుంటారన్నారు. వారి స్వంత పనులను మానుకొని గ్రామ పరిశుభ్రమే లక్ష్యంగా పనిచేస్తారని కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి పని చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, మండల అధ్యక్షుడు దాత్రిక మారుతి, ఎంఎస్ఎస్ఓ మండల ఇన్చార్జి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్, పారిశుద్ధ కార్మికులు రవి, కుమార్, మైసయ్య, రాజవ్వ, ఎల్లవ్వ, శ్యామల, నాగవ్వ, తదితరులు పాల్గొన్నారు.

రైతు ధర్నాలో పాల్గొననున్న మాజీ మంత్రి హరీష్ రావు

నవతెలంగాణ-కొల్చారం



ఈనెల 9న నిర్వహించే రైతు ధర్నాలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పాల్గొననున్నట్లు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్, యువజన అధ్యక్షులు సంతోష్ రావులు శుక్రవారం తెలిపారు. మండల కేంద్రమైన కొల్చారం బస్టాండ్ ఆవరణలో నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే రైతు ధర్నాలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ ధర్నాను మండల ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని నందగోకుల్ గ్రామానికి చెందిన లక్ష్మి రాజయ్యల కూతురు పూజ వివాహానికి మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమం తరావు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, మండల అధ్యక్షుడు మారుతి, ఎమ్ ఎస్ఎస్ఓ మండల ఇన్చార్జి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్, నార్లాపూర్ తాజా మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి, సుప్రభాత రావు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పక్కలోయలో పడ్డ స్విఫ్ట్ కారు..!!

నవతెలంగాణ-మెదక్ రూరల్



మెదక్ నుంచి హైదరాబాద్ వెళుతున్న టీ.ఎస్.35ఏచ్8788 స్విఫ్ట్ కారు ఉదయం తెల్లవారుజామున శుక్రవారం హైదరాబాద్ మెదక్ జాతీయ రహదారి మాచ వరం గేటు వద్ద లో యలోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఏమి కాలేదు.

9న జాతీయ మాల మహానాడు మెదక్ జిల్లా సమావేశం

నవతెలంగాణ-నిజాంపేట



జాతీయ మాలమహానాడు మెదక్ జిల్లా సమావేశం 9వ తేదిన ఉదయం 12గంటలకు చేగుంట మండలంలో ఉన్న గవర్నమెంట్ గెస్ట్ హౌస్ దగ్గర జరుగుతుందని మెదక్ జిల్లా జాతీయ మాల మహానాడు అధ్యక్షులు కల్లూరి సంజీవ పేర్కొన్నారు ఎస్సీ వర్గీకరణను నిలుపుదల చేయాలని 25వ తేది నుంచి భద్రాచలం నుంచి మాలల మహా పాదయాత్ర కొనసాగుతూ జిల్లాకు 24వ తేదిన వస్తుందన్నారు. కావున అన్ని మండలాల నుంచి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు పప్రతి ఒక్కరు పాల్గొనాలన్నారు. ఈ సమావేశం ముఖ్య అతిథిలుగా జాతీయ మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనిగిరి రవికుమార్. రాష్ట్ర ఉపాధ్యక్షులు సామలఅశోక్, ఆకుల పెంటయ్య ప్రచార. కార్యదర్శి , రాష్ట్ర ఊరట్ల శివ రాష్ట్ర సహాయ కార్యదర్శి ,రాష్ట్ర పొలిట్ బ్యూరో చేర్మెన్ ర్యాకం శ్రీరాములు, తదితరులు పాల్గొంటారని తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న బోయిని రమేష్‌కు ముగ్గురు ఆడకూతుర్లే ఉన్నందున వారి కుటుంబానికి చిన్ననాటి బాల్య మిత్రులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారి పేరు పైన డిపాజిట్ చేయడం జరిగిందని తెలిపారు. బాల్య మిత్రులు అయినా తాజా మాజీ ఉప సర్పంచ్ నీలం సంజీవులు, సంగు వెంకటేష్, కిరణ్ చారి, స్వామి, బాలరాజు, కుమార్, నాగరాజు, సురేష్, బుర్ర నవీన్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, రాజేంద్ర గౌడ్, సాయిభరత్, మల్లేశం, వెంకటస్వామి, సాయి, రాంపూర్ స్వామి, మస్కట్ స్వామి, వెంకటేష్‌లు 2005 - 06 బ్యాచ్ మెంట్స్ ఆధ్వర్యంలో రూ.20,000లు వారి పిల్లల పేరు పైన బ్యాంక్ నందు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడం జరిగింది.

6వ వార్డులో నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభం

- మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు ఎల్లమ్మ కమాన్‌లో వార్డు ప్రజల సౌకర్యార్థం నూతన సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సహకారంతో తూప్రాన్ మున్సిపాలిటీలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కమిషనర్ పి.గణేష్ రెడ్డి, 6వ వార్డు కౌన్సిలర్ పల్లెర్ల జ్యోతి రవీంద్ర గుప్తా, కౌన్సిలర్లు జిన్నా భగవాన్ రెడ్డి,శ్రీశైలం గౌడ్, బాణాపురం రాజు, కుమ్మరి రఘుపతి, జమాల్పూర్ లక్ష్మీబాయి నర్సోజి, పట్టణ పుర ప్రముఖులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించిన డీఎస్పీ

నవతెలంగాణ-వెల్దుర్తి



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను తకస్మికంగా శుక్రవారం తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. మండలంలో దొంగలు పెట్రేగి పోతున్నారని పోలీసుల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఎస్సై రాజుకు సూచనలు సలహాలు చేశారు. రోడ్లపై ధాన్యం ఆరబోసిన రైతులకు యాక్సిడెంట్ ల పై అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు భద్రతలపై వివరించాలన్నారు. రోడ్లపై ధాన్యం ఆరబోసిన రైతుల వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని మరోసారి గుర్తు చేశారు. రోడ్డు నిబంధనలు పాటించాలని రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. క్రైమ్ వివరాలను పరిశీలించారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టిజన్ కార్మికుల మనోభావాలను దెబ్బతీయవద్దు

- టీవీ ఏసీ జాక్ చైర్మెన్ స్వామి

నవతెలంగాణ-మనోహరాబాద్



విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల మనోభావాలు దెబ్బతీస్తూ మాట్లాడిన మాటలను 327 యూనియన్ నాయకులు శ్రీధర్ వెనక్కి తీసుకోవాలని టీవీ ఏసీ జాక్ చైర్మెన్ బీఎస్ స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 327 యూనియన్ నాయకులు శ్రీధర్ ఆర్టిజన్ కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు, అదేవిధంగా భవిష్యత్తులో ఇలాంటి మాటలు మాట్లాడితే కార్మికులు చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా. ఆర్టిజన్ కార్మికుల క్షేమం కోరుకుంటే కార్మికుల పక్షాన.ఉండి. మా యొక్క కన్వర్షన్ కోసం మీ సాయశక్తుల ప్రభుత్వంతో గాని మేనేజ్మెంట్‌తోని, మాట్లాడతారని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీవీ ఏసీ జాక్ కో కన్వీనర్ వడ్ల తిరుపతి, కన్వీనర్ దుర్గేష్, సోషల్ మీడియా ఇన్చార్జ్ జిన్నా నాగరాజు, పాల్గొన్నారు.

సర్వేలో ప్రతి ఇంటిని నమోదు చేయాలి

- స్వయంగా తన నివాస గృహ సమాచారాన్ని ఎన్యుమరేటర్లకు అందించిన కలెక్టర్



నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ మున్సిపాలిటీ ఒకటో వార్డులో గృహాల జాబితా నమోదు మూడో రోజులో భాగంగా కలెక్టర్ నివాసగృహాన్ని మున్సిపల్ కమిషనర్, ఎన్యుమరేటర్లు సర్వే చేశారు. వెనుకబడిన తరగతులు, ఇతర బలహీనవర్గాల అభ్యున్నతికై సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సర్వే జిల్లాలో సమర్థవంతంగా అమలవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మెదక్ మున్సిపాలిటీ ఒకటో వార్డులో గృహాల జాబితా నమోదు మూడో రోజులో భాగంగా కలెక్టర్ నివాసగృహాన్ని సర్వే చేయడానికి వచ్చిన ఎనిమినేటర్లకు కలెక్టర్ పూర్తి సమాచారం అందించి సహకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మూడో రోజు గృహాల జాబితా నమోదు చేస్తున్నామని ఏ ఒక్క ఇంటిని వదిలిపెట్టకుండా జాబితా సిద్ధం చేస్తున్నామన్నారు. రేపటి నుంచి పూర్తి సమాచారంతో సమగ్ర సర్వే కొనసాగుతుందని ప్రజలందరూ సహకరించాలన్నారు. నిన్నటి వరకు గృహాల జాబితా నమోదులో భాగంగా 1613 బ్లాకులలో 1613 ఎన్యుమరేటర్‌లను,167 సూపర్వైజర్లను నియమించుకున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో 1లక్షా 23వేల 326 ఇండ్ల జాబితా నమోదు చేయగా పట్టణ ప్రాంతంలో-19754 , జిల్లా వ్యాప్తంగా-01 లక్ష 43 వేల 80 ఇండ్ల జాబితా నమోదు పూర్తి చేసినట్లు చెప్పారు. గృహాల జాబితా చివరి రోజు మా ఇంటిని సర్వే నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నా భార్య సంగిరెడ్డి శ్రీజ ఇంటి యజమానిగా మున్సిపాలిటీ- మెదక్, వార్డు నెంబర్ 018-ఎన్యుమరేషన్ బ్లాక్-17120075 ఎన్యుమరేషన్ బ్లాక్‌లో కుటుంబ సభ్యుల క్రమ సంఖ్య-(094) ఇంటి నెంబర్-1-12-26/9గా నమోదు చేశారన్నారు. గృహాల జాబితా నమోదుకు వచ్చిన ఎన్యుమరేటర్లకు సమగ్ర సమాచారం ఇచ్చి సహకరించామని తెలిపారు. అనంతరం ఇంటికి స్టిక్కర్ వేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ గృహాల జాబితా సమాచారాన్ని అందించి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ రెడ్డి, ఎన్యుమరేటర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు







నవతెలంగాణ-తూప్రాన్

మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఎంతో ఉపయో గపడుతుందని త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమాలను చేపట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సీఎం ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్ పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్త, రాముని గారి శ్రీశైలంగౌడ్, జిన్నా భగవాన్ రెడ్డి, భానాపురం రాజు, కుమ్మరి రఘుపతి, అర్.ఎం.పి, పి.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, డాక్టర్ అఫ్సర్ భాయ్, పూల షరీఫ్ భాయ్, సమీర్, హజర్, అస్నూ భాయ్, ఆవుబోతుపల్లి కొత్తపల్లి నర్సింలు, సత్యం యాదవ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్

ప్రభుత్వ ఆసుపత్రిలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ఆసుపత్రిలోని శుక్రవారం రోగులకు పండ్లు పంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, భవిష్యత్తులో ప్రభుత్వ ఆసుపత్రులను మరింత అభివృద్ధి చేసి, రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజల సౌకర్యార్థం అన్ని రకాల సదుపాయాలను కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, డాక్టర్ అమర్ సింగ్, కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, రామునిగారి శ్రీశైలం గౌడ్, జిన్నా భగవాన్ రెడ్డి, బాణాపురం రాజు, కుమ్మరి రఘుపతి, డాక్టర్ అప్సర్, షరీఫ్, సమీర్, హజర్, కొత్తపల్లి నర్సింహులు, గుర్రం రాములు, దుర్గం నగేష్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు ఇంకా ఎన్నెన్నో చేసుకోవాలని ఆకాక్షించారు. రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని ఎల్లమ్మ తల్లిని కోరుకున్నామన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి విజయం సాధించారని రైతు రుణమాఫీ లాంటి పథకాలను ప్రవేశ పెట్టి ప్రజలందరికీ చేరువయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మారుతీ, ఎంఎస్ఎస్ఓ మండల ఇన్చార్జి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, నిజాంపేట టౌన్ అధ్యక్షులు నసీరుద్దీన్, మోహన్ రెడ్డి, తాజా మాజీ ఉప సర్పంచ్ బాబు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, వై వెంకటేశం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రాజయ్య, శ్రీకాంత్ గౌడ్, రాజిరెడ్డి, రామావత్ రాజు, భూమా గౌడ్,పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధిలోని శేరిపల్లి గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్ ఆధ్వర్యంలో శేరిపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి, మిఠాయిలను పంచి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీరామ్ భారత్ ఆధ్వర్యంలో గ్రామ ఆంజనేయ దేవాలయం కూడలిలో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్, శ్రీరామ్ భరత్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నాయకుడు రేవంత్ రెడ్డి అని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏకైక నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాళ్ల కృష్ణ గౌడ్, మాజీ వార్డ్ సభ్యుడు నర్సింలు గౌడ్, కాంగ్రెస్ నాయకులు తాళ్ల చిన్న కృష్ణ గౌడ్, బాలాజీ, లక్ష్మి నర్సింలు, మల్లేశం, పెంటయ్య, యాదవ్, బాలకృష్ణ గౌడ్, తాళ్ల స్వప్న, చిన్నబాబు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-చిలిపిచేడ్

శపథం చేసి కేసీఆర్‌ను గద్దె దించిన ఘనుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కార్యకర్తలు అభిమానులు అన్నారు. శుక్రవారం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా చిలిపిచేడ్ మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోని అభివృద్ధి సాధ్యమన్నారు. మండల నాయకులు పాల్గొన్నారు

మున్సిపల్‌లో 3వరోజు సమగ్ర సర్వే

- ఆర్డీఓ, మున్సిపల్ చైర్ పర్సన్



నవతెలంగాణ-తూప్రాన్

మున్సిపాలిటీ పట్టణంలో 3వరోజు చేస్తున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కార్యక్రమాలు శుక్రవారం తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ సర్వే కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రాజకీయ, కుల, విద్య, ఆర్థిక, సామాజిక అంశాలలో పరిపూర్ణమైన వివరాలతో సర్వే చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను పకడ్బందీగా, పక్కా వివరాలతో, సర్వే ఫార్మాట్లో నమోదు చేయాలని సర్వే ఎన్యుమరేటర్లకు సూచించారు. ఇంటింటి సర్వేలో భాగంగా హౌస్ లిస్టింగ్, చేసి ఇంటింటికి స్టిక్కర్ అతికించాలని తెలిపారు. మున్సిపాలిటీలో 3వ రోజు 4వ వార్డులో చేపట్టిన సర్వేలో ఎన్యుమరేటర్లు నమోదు చేసిన కుటుంబ సభ్యుల వివరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్, కమిషనర్ పి.గణేష్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ రఘువరన్, మున్సిపల్ సిబ్బంది, సర్వే ఎన్యుమరేటర్లు, ప్రజలు, పాల్గొన్నారు.

రజాక్‌పల్లి సర్పంచ్ రేసులో కనకరాజు

- గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తా




నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ పోటీలో నీల కనకరాజు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. గత ఐదు సంవత్సరాల క్రితం సర్పంచ్‌గా పోటీ చేస్తే గెలిచేవాడని గ్రామ పెద్ద మనుషుల బుజ్జగింపుల వలన సర్పంచ్ బరిలో నుంచి తప్పుకోవడం జరిగిందని లేకుంటే అతనే గెలిచేవాడని గ్రామస్తులు తెలిపారు. అప్పటినుంచి గ్రామస్తులకు చేదోడువాదోడుగా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్నాడని గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన ముందుండి పనిచేస్తున్నాడని గ్రామస్తులు కొందరు పేర్కొన్నారు. గ్రామస్తులు అందరితో కలిసిమెలిసి ఉంటూ ఎలాంటి భేసజాలకు తావివ్వకుండా ఉంటాడని గ్రామస్తులు తెలిపారు. ఈసారి ఎట్టి పరిస్థితుల్లో కనకరాజు గెలిపించుకుంటామని గ్రామస్తులంటున్నారు. కనకరాజును సంప్రదించగా గ్రామస్తుల కోరిక మేరకు పని చేస్తానని వారి అడుగుజాడల్లో నడుచుకుంటానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావును ఆదర్శంగా తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానంటున్నారు. ఆయన సహకారంతో ప్రత్యేక నిధులను తీసుకొచ్చి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు

రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి

- తూప్రాన్ ఆర్డీఓ జయచంద్ర రెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

రైతులు ఆర్గాలం పండించిన ధాన్యాన్ని త్వరితగతిన తూకం వేసి వెంట వెంటనే రైస్ మిల్లులకు చేరవేయాలని తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి కొనుగోలు కేంద్ర సిబ్బందికి తగు సూచనలు చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో పిఏసిఎస్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు తాలు తేమశాతం లేకుండా కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. తిరిగి బియ్యాన్ని మీకే అందించడం జరుగుతుందన్నారు. అందుకు జాగ్రత్త వహించాలన్నారు. ధాన్యాన్ని ఆరబెట్టిన అనంతరం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచనలు చేశారు. 15 రోజుల్లో వరి ధాన్యం పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈయన వెంట తహశీల్దార్ వ్యవసాయ అధికారులు ఉన్నారు.

జామియా మస్జిద్‌లో సమగ్ర కుటుంబ సర్వేపై అవగాహన

నవతెలంగాణ-నార్సింగి



మండల కేంద్రంలోని జామియా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు ఎండి చాంద్ పాషా ఖురేషి ఆధ్వర్యంలో మస్జిద్ ఇమాం మహ్ఫూజ్ ఆలంకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. గత తొమ్మిది సం. నుంచి జామియా మస్జిద్‌లో ఇమాంగా తన సేవలను అందించి ఇతర చోట ఇమాంగా వెళుతుండడంతో మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అనంతరం జర్నలిస్టు, మస్జిద్ అకౌంటెంట్ సలీం షేక్ ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే పై అవగాహన కల్పించారు. సర్వేలో అవసరమయ్యే ఆధార్ కార్డు, రాషన్ కార్డు, పట్టా పాస్ పుస్తకం అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సర్వేలో అడిగే వివరాలను నిస్సంకోచంగా ఉన్నవి ఉన్నట్లుగా వివరించాలని, భవిష్యత్తులో సర్వే వల్ల కలిగే ఉపయోగాలు వివరించి, సర్వేపై ఉన్న అపోహలను, సందేహాలను తొలగించారు. చదువుకున్న యువకులు తమ చుట్టు పక్కల గల నిరక్షరాస్యులు, ముసలి వారికి సర్వే విషయంలో తోడ్పాటు అందించాలని, ఎన్యుమరేటర్‌లకు తమ పూర్తి సహాయ సహకారాలు అందివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ ఉపాధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్, ప్రధాన కార్యదర్శి రబ్బానీ, కోశాధికారి యూసుఫ్, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ బాఖర్ పాషా, సభ్యులు సాదఖ్, గౌస్, ఏజాజ్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యం

నవతెలంగాణ-తూప్రాన్



విద్యతో మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యమని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యులు ఉప్పులేటి నరేష్ శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు తూప్రాన్ సీఐ రంగకృష్ణ ఆధ్వర్యంలో తూప్రాన్ మండల కేంద్రములోని నలంద జూనియర్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం, సైన్సు, మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉప్పులేటి నరేష్ అవగాహన కల్పించారు. ప్రస్తుతం సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి యువత నడుం బిగించాలని, దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా, సామాజికంగా మోసం చేస్తున్నారని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జానీ భాష, నర్సింహులు, పెంటయ్య, ప్రిన్సిపల్ ప్రసాద్, పోలీస్ సిబ్బంది, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



మండలంలోని రాజ్‌పేట్ గ్రామంలో శ్రీ సహకార ప్రసన్నాంజనేయ శివ పంచాయతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం శుక్రవారం కన్నుల పండుగగా సాగింది మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి అనుగ్రహంతో గ్రామం పచ్చగా ఉండాలని, ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిని ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ సరిత సాయ గౌడ్, యామి రెడ్డి, లింగం, లక్ష్మినారాయణ, సాయిలు, కిషన్, మాజీ ఎంపీటీసీ జ్యోతి సిద్ద రెడ్డి, స్వప్న దుర్గా రావు, నాయకులు మేకల సాయిలు, గోపాల్ రావు, బాబా గౌడ్, సాప. సాయిలు, రాంచంద్రరెడ్డి, సంతోష్ గౌడ్, అశోక్, మల్లేశం, భూమయ్య, విట్టల్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయునికి వీడ్కోలు



నవతెలంగాణ-నార్సింగి : మండల పరిధిలోని పెద్ద తాండా ప్రాథమికోన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునికి బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాషా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా బాషా మాట్లాడుతూ తమ తాండాలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో మల్లేశం గత 12 సం.గా ఉపాధ్యాయునిగా విశిష్ట సేవలను అందించారని తెలిపారు. విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పడంలో ఆయన ప్రత్యేకతను చాటుకునేవారని, విద్య పట్ల విద్యార్థులకు ఆసక్తి కలిగేలా పాఠాలు నేర్పేవారని కొనియాడారు. ఆయన తమ పెద్ద తాండా పాఠశాలను వీడి బదిలీ పై శివ్వంపేట వెళ్ళడం తమకు, గ్రామస్థులకు, ముఖ్యంగా విద్యార్థులకు బాధిను కలిగిస్తుందని, ఉద్యోగాలలో బదిలీ సాధారణంని,సేవలను తాము ఎల్లప్పుడూ గుర్తించుకుంటామన్నారు. మల్లేశం సార్ భవిష్యత్తులో ఉద్యోగాభ్యుది కలగాలని కోరుకున్నారు. మల్లేశం మాట్లాడుతూ ఇన్ని ఏండ్లుగా ఇక్కడ తన విద్యావృత్తి నిర్వర్తించడం తనకు సంతోషాన్ని, సంతృప్తిని కలిగించిందని, తాండా వాసులు తనను తమ స్వంత మనిషిగా చూసుకుని, పిల్లలకు చదువు నేర్పడానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. ఉద్యోగంలో బదిలీలు సాధారమని, ఎక్కడైనా తన వృత్తి పట్ల పూర్తిగా న్యాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చత్రియా నాయక్, బీజేపీ గ్రామ అధ్యక్షుడు వసు రాం, ఉపాధ్యక్షుడు నితిన్, బీజేవైఎం అశోక్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు , ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏంఈఓగా బాధ్యతలు స్వీకరించిన మురళీ మోహన్

నవతెలంగాణ-నార్సింగి : మండల విద్యాధికారిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఎస్. మురళీ మోహన్ బాధ్యతలను స్వీకరించారు. ఇటీవల చేగుంట ఏంఈఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నీరజకు మండల అదనపు బాధ్యతలు అప్పగించగా, మురళీ మోహన్ శుక్రవారం నుంచి ఏంఈఓగా పూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మురళీకు ఏంఈఓ నీరజ, శేరీపల్లి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు తిరుపతి, ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు వీరేందర్, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తపస్ మండల అధ్యక్షుడు తీగుళ్ళ స్వామి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పూర్ణ చందర్ రావు, రామ కృష్ణా తదితర ఉపాధ్యాయులు మురళీ మోహన్‌కు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఏంఈఓ మురళీ మాట్లాడుతూ మండలంలో విద్యా ప్రమాణాల, విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తానని, అందరూ సహాయ సహకారాలు అందివ్వాల ని కోరారు.



పాఠశాల విద్యార్థుల ఎంపిక

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఎస్‌జీఎఫ్ మెదక్ జిల్లా అండర్ 14 బాలుర వాలీబాల్ జట్టుకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు మురళీ మోహన్ తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన శ్రీజయ్, ఈశ్వర్‌లను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా మురళీ మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగంలో కూడా ముందుండాలని, విద్యార్థి సమగ్ర అభివృద్ధి క్రీడలతోనే సాధ్యం అవుతుందన్నారు. క్రీడలతో దేహ దారుఢ్యం, ఆరోగ్యం, ఆత్మ విశ్వాసం లభిస్తుందని, క్రీడలలో రానిస్తే స్పోర్ట్స్ కోటాలో భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ అశోక్, పూర్ణ చందర్ రావు, శర్మ రామకృష్ణ, వెంకటేష్, స్వామి, ప్రసాద్, దీప, పావని, స్వప్న పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
సిద్దిపేట
శనివారం | 09 నవంబర్ 2024 | www.navatelangana.com

ఉచిత దంత వైద్య శిబిరం



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల ఆధ్వర్యంలో శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దంత వైద్యులు ఏ అరవింద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి దంత సమస్యలు ఉన్న వెంటనే సంబంధిత వైద్యుల దగ్గరికి వెళ్లి పరీక్షలు చేయించుకోని, చికిత్స పొందాలన్నారు. చాక్లెట్ లాంటి తీపి పదార్థాలకు దూరంగా ఉంటే దంత సమస్యలు వచ్చే అవకాశం చాలా తక్కువగా ఉంటుందన్నారు. ప్రతిరోజు రెండుసార్లు దంతాలను బ్రష్ సహాయంతో శుభ్రపరచుకోవాలన్నారు. తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరాలు నిర్వహించి విద్యార్థులకు దంత సమస్యలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం 220 మంది విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్, వైద్యులు వి. నవీన్, ఎం.రమాదేవి, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన



నవతెలంగాణ-నంగునూరు

జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య ఆదేశాల మేరకు శుక్రవారం నంగునూరు మండలంలో ఉపాధి హామీ చట్టం పనులను అధికారులు పరిశీలించారు. సిద్దిపేట క్లస్టర్ ఏపీడీలు శివాజీ, శ్రీనివాస్ గౌడ్ మొదటగా రాంపూర్ గ్రామంలో ఎన్.హెచ్ ప్లాంటేషన్, బద్దిపడగ గ్రావెల్ రోడ్డు, నర్సరీలను సందర్శించారు. సిద్దన్నపేట గ్రామ పంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్లానింగ్ ప్రాసెస్‌లో పనులను గుర్తించుట, జాబ్ కార్డు అప్డేషన్, ఏడు రిజిస్టర్ల నిర్వహణ ఏ విధంగా చేస్తున్నారో పరిశీలించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కన్సల్టెంట్ జి.శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ ఎ. శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రవీందర్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంను వ్యాపారులు అమలు చేయాలి

-మున్సిపల్ కమిషనర్ అశ్రీత్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని వాణిజ్య వర్తక వ్యాపారస్తులు ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయాలని, దానికి అందరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ సూచించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించి, ఎకోలాస్టిక్ వాడాలని సూచించారు. ఎకోలాస్టిక్ ఉత్పత్తులు 100 శాతం కంపోస్టబుల్ బయోప్లాస్టిక్‌లతో తయారు చేయబడతాయనీ, ఎవరో చెప్తే కాకుండా తాను స్వయంగా కంపెనీకి వెళ్లి తయారీ విధానం పరిశీలించానన్నారు. ఈ సమావేశంలో మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి , శానిటరీ ఇన్స్పెక్టర్‌లు, పట్టణంలోని వ్యాపారస్తులు పాల్గొన్నారు

నేడు పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం



నవతెలంగాణ-దుబ్బాక రూరల్/ మిరుదొడ్డి

దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో 33 కేవీ ఫీడర్ మరమ్మతుల్లో భాగంగా సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు దుబ్బాక విద్యుత్ శాఖ ఏడీఈ గంగాధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మండల పరిధిలోని హబ్సీపూర్, తిమ్మాపూర్, పద్మనాభునిపల్లి గ్రామాలకు అలాగే మిరుదొడ్డి మండల పరిధిలో దర్మారం, అందె, కొండాపూర్ గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. ఈ విషయం దృష్టిలో ఉంచుకుని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం



నవతెలంగాణ-మర్కుక్

రైతులు పండించిన వడ్లను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని వర్గల్ పీఏసీఎస్ చైర్మెన్ రామకృష్ణ రెడ్డి, పాములపర్తి మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో వర్గల్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు యాదగిరి, రాములు , పాతూరు తాజా మాజీ సర్పంచ్ అరుణ నర్సింలు, నాయకులు లక్ష్మణ్, క్రాంతి కుమార్, దేగల నర్సింలు, స్వామి, నవీన్, మల్లేష్, యాదగిరి, నాగిరెడ్డి, హనుమంత రెడ్డి, రైతులు, తదితరులున్నారు.

మాతృ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



నవతెలంగాణ-సిద్దిపేట

ఈ నెల 10న మాతృమూర్తుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు సిద్దిపేట మాతృ మండలి సంయోజక్ పోకల ప్రసన్న తెలిపారు. శుక్రవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఆమె మాట్లాడుతూ సరస్వతి శిశుమందిర్‌లో జరిగే కార్యక్రమనికి మాతృ మూర్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తల్లి ఒడి, దేవుని గుడి, చదువుల బడి ఇవి మూడు భారతీయుల శ్రద్ధ కేంద్రాలన్నారు. ఎన్నో ఏళ్ల విదేశీయుల దాడి వల్ల ఈ మూడు శ్రద్ధ కేంద్రాలు ధ్వంసం చేయబడిన కారణంగా ప్రస్తుతం సమాజంలో అనేక అసాంఘిక కార్యక్రమాలు జరగడాన్ని మనం చూస్తున్నామన్నారు. వీటిని ఎదుర్కోవాలంటే మళ్ళీ మనం మూడు శ్రద్ధ కేంద్రాలను బలోపేతం చేయాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాతృమండలి సభ్యులు మోతుకు అనిత, రేండ్ల కల్పన, సుజాత, నీరటి నాగమణి, మాధవి, వాసవి, పద్మ వనజ, జ్యోతి, సౌమ్య, భాగ్య, పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండలంలోని రేబర్తి, మద్దూరు, మర్మముల, సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో త్రీఫేస్ విద్యుత్ అంతరాయం ఉంటుందని మద్దూరు ఇంచార్జి ఏఈ మధు, ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ముస్త్యాల 33 కేవీ సబ్ స్టేషన్‌లో విద్యుత్ మరమ్మతులు ఉన్నందున రేబర్తి, మద్దూరు, మర్మముల, సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు త్రీఫేస్ విద్యుత్ అంతరాయం ఉన్నట్లు తెలిపారు. సింగిల్ ఫేస్ యధావిధిగా సరఫరా ఉంటుందని రైతులు గమనించాలని కోరారు.

సిద్దిపేట కవులకు సాహిత్య పీఠం విశిష్ట ప్రతిభ పురస్కారం

-పురస్కారానికి ఎంపికైన వర్కోలు లక్ష్మయ్య, పెందోట వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-సిద్దిపేట

తెలుగు సాహిత్య పీఠం 14వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆదివారం సాహిత్య రంగంలో పలు పురస్కారాలు అందజేయ నున్నారు. అందులో భాగంగా సిద్దిపేటకు చెందిన కవి, గాయకులు, బాలసాహితీవేత్త వర్కోలు లక్ష్మయ్య, కవి, బాలసాహితీవేత్త పెందోట వెంకటేశ్వర్లులకు కురిమిళ్ళ లలిత స్మారక విశిష్ట ప్రతిభ పురస్కారాన్ని అందజేయనున్నట్లు అధ్యక్షులు చిక్కా రామదాసు తెలిపారు. సిద్దిపేట జిల్లా సాహిత్యంలో విశేషంగా కృషి చేస్తున్న వారికి తెలుగు కళా పీఠం విశిష్ట ప్రతిభ పురస్కారాలకు ఎంపిక కావడం పట్ల సిద్దిపేట కవులు ఐతా చంద్రయ్య, ఎన్నవెల్లి రాజమౌళి, ఉండ్రాళ్ళ రాజేశం, బస్వరాజ్ కుమార్, సింగీతం నరసింహారావు, కోణం పర్శరాములు, మంచినీళ్ల సరస్వతి, ఎడ్ల లక్ష్మి, చిరంజీవి, తిరుపతి, డాక్టర్ సుధాకర్ తదితరులు అభినందనలు తెలిపారు.

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక దిగుబడి

-మండల వ్యవసాయ అధికారి బి.రామకృష్ణ



నవతెలంగాణ-మద్దూరు

ఆయిల్ ఫామ్ సాగులో సరైన మెలకువలు పాటిస్తే అధిక లాభాలు పొందవచ్చని ఏవో రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బియ్య సిద్దులు, ఆయిల్ ఫామ్ పంటను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వంటి నూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలంటే ఆయిల్ ఫామ్ సాగు చేయించుకోవచ్చు అని తెలిపారు. నాలుగో ఏడాది నుంచి దిగుబడి ప్రారంభమై 30 ఏళ్ల వరకు ప్రతి నెల రెండు కోతలతో అధిక ఆదాయాన్ని పొందవచ్చు అన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఉంటాయని అలాగే ప్రభుత్వం ఆయిల్ ఫామ్ పంట చేసిన వారికి 90శాతం సబ్సిడీ అవకాశం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజు, రైతులు పాల్గొన్నారు .

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హరి చందన, సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి



నవతెలంగాణ-కొండపాక

మెదక్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హరిచందన, జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరితో కలిసి సిద్దిపేట జిల్లా గజ్వెల్ పట్టణం కుకునూర్ పల్లి మండలంలోని రామచంద్రపూర్ గ్రామంలో నిర్వహించిన సామజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వేను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఈ నెల 6 వ తేది నుంచి జిల్లా వ్యాప్తంగా ఎన్యూమరేటర్లు ఇంటింటికి తిరిగి యజమాని పేరుతో స్టిక్కర్ వేస్తున్నారని, స్టిక్కరింగ్ తర్వాత ప్రభుత్వం చూసించిన ఫార్మట్లో సమాచారంను ఎన్యూమరేటర్లు సేకరిస్తారన్నారు. ఈ విషయాల సేకరణ వలన ప్రజలకు ఏమి అవసరమో ప్రభుత్వం గుర్తించి సంక్షేమ పథకాలను మరింత సమర్ధవంతంగా రూపొందించడానికి వస్తదన్నారు. ఈ విషయాన్ని గమనించి ప్రజలు తమవద్ద ఆధార్ కార్డు, రేషన్ కార్డు తదితర పత్రాలతో పాటు ఇతర వివరాలను ఎన్యూమరేటర్లకు సమాచారం అందించి ఈ సర్వేను విజయవంతం చేయడంలో ప్రభుత్వానికి సహకరించాలని ప్రజలకు సూచించారు.

అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణపై ఆర్డీవోలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రూ.3లక్షల 45వేల 230 కుటుంబాలు ఉన్నాయని ఈ సర్వేలో 2032 మంది ఎన్యూమరేటర్లు, 240 మంది సూపర్వైజర్లను నియమించామని ఇంటింటి స్టిక్కరింగ్ దాదాపు పూర్తిగా వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి హరిచందన దాసరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వలన ప్రజలకు కలిగే ప్రయోజనాలను ప్రజలకు ముందస్తుగా వివరించి వారి పూర్తి వివరాలను వచ్చేంతంగా ఎన్యూమరేటర్లకు అందించేలా అధికారులు ఎన్యూమరేటర్లకు దిశా నిర్దేశం చేయాలని అన్నారు. సమాచార సేకరణలో ఎలాంటి కాంప్రమైజ్ లేకుండా ప్రజలను కన్విన్స్ చేసి సంపూర్ణంగా సేకరించాలని ఎలాంటి సందేహాలు ఉన్న మాస్టర్ ట్రైనర్లు, జిల్లా అధికారులను తెలుసుకొని ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రత్యేక అధికారులు ఈ కార్యక్రమాన్ని సీరియస్‌గా మానిటరింగ్ చేయాలనీ అన్నారు. సేకరించిన డాటాను జాగ్రత్తగా ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లా నోడల్ అధికారి అబ్దుల్ హమీద్, సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్ ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, చంద్రకళ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్

ఆర్థిక, సామాజిక సర్వే పకడ్బందీగా నిర్వహించాలని స్పెషల్ అధికారి హరి చందన, సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి, సూచించారు. శుక్రవారం కుల గణన కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డులో ఇంటింటి సర్వేను వారు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సామాజిక ఆర్థిక, కుల గణాంకాల సర్వేకు సహకరించాలని కోరారు. ఈనెల 30 వరకు జరిగే ఈ సర్వేలో ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించాలని ప్రభుత్వం సూచించిన విధంగా పూర్తి వివరాలను సేకరించాలని చెప్పారు. సర్వే అధికారులు ఇంటి యజమానులను అడుగుతున్న ప్రశ్నలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రజల నుంచి వస్తున్న స్పందన ఇతర విషయాల ను అడిగి తెలుసుకున్నారు. సర్వేపరంగా తీసుకోవలసిన జాగ్రత్తలను అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, సూపర్వైజర్‌లు తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- సీఐ శ్రీను, ఎస్ఐ అపూర్వ రెడ్డి



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

మూఢనమ్మకాలు నమ్మద్దు, సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, ఎస్ఐ అపూర్వ రెడ్డి సూచించారు. గురువారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పెద్ద లింగారెడ్డి పల్లి గ్రామంలో పోలీస్ కళాబృందం ప్రజలను చైతన్యపరిచే కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్‌కి, కాలేజీకి వెళ్లే పిల్లల ప్రవర్తనను గమనించవలసిన బాధ్యత తల్లిదండ్రులది. అవసరం మేరకే సెల్ ఫోన్ వాడాలి, గూగుల్ పే, ఫోన్ పే చేసేటప్పుడు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. యువత చెడు మార్గంలో వెళ్లకూడదని సూచించారు. మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఏదైనా సైబర్ నేరం జరిగితే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. అనంతరం వారు గ్రామంలోని వృద్ధులైన తల్లిదండ్రులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రమేశ్ కొదాది, శ్రీనివాస్ కొదాది, పోలీస్ కళాబృందం సభ్యులుబాలు, రాజు, తిరుమల, సాంస్కృతిక సారథి బృందం సభ్యులు రవి, రవీందర్, ఎల్లయ్య, తిరుమలయ్య, భార్గవి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గత పాలకులు మొక్కుబడిగా ఇచ్చారు

- ఓట్ల రాజకీయం కోసం
- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



నవతెలంగాణ-సిద్దిపేట

గత బీఆర్ఎస్ ప్రభుత్వం మొదటి ఐదేండ్లల్లో ప్రజలకు ఏమి చేయలేదని, ఓట్ల కోసమే రైతు బంధు, ఇతర సంక్షేమ కార్యక్రమాలను తీసుకువచ్చారని, అవి కూడా మొక్కుబడిగా ఇచ్చారని ఓట్ల రాజకీయ కోసమేనని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు విమర్శించారు. పట్టణంలో 37వ వార్డు కౌన్సిలర్ సాకి బాల్ లక్ష్మి ఆనంద్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేకు కట్ చేసి, సుమారు 2వేల మందికి బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ బతుకమ్మ చీరలు అదో పెద్ద అవినీతి స్కామ్ అని, అలాంటి పథకాల జోలికి రేవంత్ రెడ్డి పోడని అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు సీఎం రేవంత్ రెడ్డి చేయడం లేదని అన్నారు. తెలంగాణ ఉద్యమం పేరిట కల్వకుంట్ల కుటుంబం లాభ పడిందని అన్నారు. మరోసారి బీఆర్ఎస్ ప్రజలను రోడ్డుమీద తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని, ప్రాణాలు కోల్పోయేది ఒకరు, సుఖపడేది మరొకరిని అన్నారు. పేరు తెలంగాణ ప్రజలది లాభం కల్వకుంట్ల కుటుంబాలది అని అన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ మాట్లాడుతూ 37వ వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. అంతకు ముందు కౌన్సిలర్ బాలలక్ష్మి ఆనంద్ మాట్లాడుతూ వార్డులో కేవలం 24 డబుల్ బెడ్ రూములు మాత్రమే ఇచ్చారని, వార్డు ప్రజలకు సహాయం చేయాలని మైనంపల్లిని కోరారు. అనంతరం కేకు కట్ చేసి, పారిశుధ్య కార్మికులకు, వార్డు మహిళలకు బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దరిపల్లి చంద్రం, అత్తు, శ్రీనివాస్ గౌడ్, శివప్ప, శ్రీనివాస్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, రియాజ్, ఎల్లమ్ యాదవ్, మహేందర్, బుచ్చిరెడ్డి, లక్ష్మి, అంజయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలు దళారులను నమ్మి మోసపోవద్దు

- జిల్లా డీఆర్డీవో పీడీ జయదేవ్ ఆర్య



నవతెలంగాణ-రాయపోల్

అన్నదాతలు దళారులను నమ్మి మోసపోవద్దని ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డీఆర్డీవో పిడి జయదేవ్ ఆర్య అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రం, కేజీబీవీ పాఠశాలలో మధ్యాహ్న భోజనం, నర్సరీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మద్దతు ధరను చెల్లించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. దళారులకు ధాన్యం విక్రయించి రైతులు నష్టపోవద్దని సూచించారు. అధికారులు, రైతులు సమన్వయంతో వ్యవహరించి కొనుగోలు సజావుగా సాగేలా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. విద్యార్థినిలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, ఆరోగ్య సమస్యలు రాకుండా పౌష్టికా ఆహారం అందించాలని సూచించారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థినిలను అడిగి తెలుసుకు న్నారు. అలాగే నర్సరీని పరిశీలించారు. మొక్కలు పెంచడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రాజు, ఎంపీఓ సయ్యద్ గఫూర్ ఖాద్రి, ఏపీఎం యాదగిరి, సీసీ విజయలక్ష్మి, సీఏ రజిత పాల్గొన్నారు.

ఆర్ఎంపీ డాక్టర్లు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి

- అర్హతకు మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు
- సిద్దిపేటరూరల్ సీఐ శ్రీను



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, అర్హతకు మించి వైద్యం చేస్తే చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను సూచించారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ సర్కిల్ పరిధిలో ఉన్న ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లకు సర్కిల్ కార్యాలయ ఆవరణలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లు గ్రామాల్లో పేద ప్రజలకు వైద్యం చేసేటప్పుడు అర్హతకు మించి వైద్యం చేయవద్దని ప్రజల యొక్క ప్రాణాలతో చెలగాటమాడవద్దని సూచించారు. ప్రథమ చికిత్సలు మాత్రమే చేసి మిగతా చికిత్సల పేషెంట్లను రెఫర్ చేయాలని సూచించారు. ఈ మధ్యకాలంలో కొంతమంది ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లు లింగ నిర్ధారణ పరీక్షలు చేయించడానికి ప్రోత్సహిస్తున్నారని తెలిసినది అలాంటి వారిపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. చట్టానికి చేతిలోకి తీసుకొని చికిత్సలు చేయించే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గర్భనిరోధక శాస్త్ర చికిత్సలు, చేయవద్దన్నారు, గర్భ నిరోధక మాత్రలు, ఇవ్వవద్దని సూచించారు. అర్హత, పరిధిలో మాత్రమే చికిత్సలు చేయాలని సూచించారు. మెడిసిన్స్ రాసేటప్పుడు హైడోస్ మెడిసిన్స్ రాసి పేషంట్లను ఇబ్బందికి గురి చేయొద్దని తెలిపారు. ఈ సమావేశంలో సిద్దిపేట రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి, రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్, చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ, బెజ్జంకి ఎస్ఐ కృష్ణారెడ్డి, ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లు పాల్గొన్నారు.

11న దుబ్బాకలో అప్రెంటిస్ షిప్ మేళా

నవతెలంగాణ-దుబ్బాక

ఈనెల 11న దుబ్బాక లోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో "ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిస్ షిప్ మేళా"ను నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ జీ.కనకయ్య తెలిపారు. ఈ మేళాలో సిద్దిపేట జిల్లా పరిధిలోని ఐటీఐ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి



నవతెలంగాణ-గజ్వేల్

అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాడ్యుటి అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గజ్వేల్ మండలంలోని అంగన్వాడీ టీచర్లు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ లో చేరారు. ఈ సందర్భంగా గోపాలస్వామి, పద్మ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు పెరుగుతున్న నిత్యవసర వస్తుల ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పదో తరగతి చదివి పదేండ్ల అనుభవం ఉన్న ఆయాలకు టీచర్ ప్రమోషన్లు కల్పించాలన్నారు. ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల్లో వినియోగించుకుంటూ వాటికి సంబంధించిన పారితోషకాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. సమగ్ర సర్వేలో ముందుగా వినియోగించుకుంటామని తెలిపి శిక్షణ ఇచ్చి సమయానికి ఇతరులను వినియోగించుకుంటున్నారన్నారు. సీఐటీయూ లో చేరిన అంగన్వాడీ టీచర్లు స్వప్న, వనజ, ఉమా, రమ, పద్మ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందపోయిన ఎల్లయ్య, వెంకట చారి పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ పార్కు కోసం మా భూములు ఇవ్వం

- ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన రైతులు



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

అక్కన్నపేట మండలంలోని చౌటపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేస్తామన్నా ఇండస్ట్రియల్ పార్కు కోసం మా భూములు ఇవ్వమని శుక్రవారం దళిత రైతులు ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతుల తో మాట్లాడకుండానే భూముల్లో సర్వే ఎలా చేస్తారని, అమాయక రైతులతో భయపెట్టి సంతకాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 312 సర్వే నంబర్‌లో గల భూమిలో ఇండస్ట్రియల్ పార్క్ నిర్మించాలనే ఆలోచన విరమించుకోవాలన్నారు. మా భూముల్లో 80శాతం దళితులే ఉన్నారని, తమ భూములు లాక్కుంటే తమ బతుకు బజారు పాలు అవుతామని ఆవేదన వ్యక్తం చేశారు. గత 60 ఏండ్ల నుంచి ఆ భూములపై ఆధారపడి బతుకుతున్నామన్నారు. ఇప్పుడు మా భూముల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తే భూములు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. దళితులమైన మాకు ఉన్న కొద్ది గొప్ప 10, 20 గుంటల భూమి కోల్పోతే రోడ్డున పడతామన్నారు. మా భూముల్లో పారిశ్రామిక ఇండస్ట్రియల్ పార్కు వద్దు ముందుగా ప్రతిపాదించినట్టుగా అక్కన్నపేట మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయాలన్నారు. ఒకవేళ మా వినతిని కాదని అధికారులు సర్వే చేసి ముందుకు వెళితే ఒప్పుకోమన్నారు. అవసరమైతే అడ్డుకునేం దుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

ఫామాయిల్ సాగుకు రైతులు ముందుకు రావాలి

- ఆయిల్ఫెడ్ అధికారి అరవింద్
- వ్యవసాయ అధికారులు ప్రవీణ్ కుమార్, అన్వేష్



నవతెలంగాణ-దుబ్బాకరూరల్

ఫామాయిల్ సాగుకు రైతులు అధిక సంఖ్యలో ముందుకు రావాలని, ప్రభుత్వం అందించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని రైతులు అధిక లాభాలు పొందవచ్చని ఆయిల్ఫెడ్ అధికారి అరవింద్, వ్యవసాయ అధికారులు ప్రవీణ్ కుమార్, అన్వేష్ అన్నారు. శుక్రవారం దుబ్బాక మండల పరిధిలోని హబ్సీపూర్, చికోడు, పెద్ద గుండవెల్లి గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం తోటలు 20 నుంచి 30 నెలల వయస్సు ఉండి గెలలు వచ్చే దశలో ఉన్నాయని, ఈ పరిస్థితుల్లో పంటలో ఎరువుల యాజమాన్యం, చీడపీడల యాజమాన్యం సమర్థవంతంగా ఉంటే అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉందన్నారు. తోటల్లో ఆయిల్ ఫెడ్ సంస్థ వారు ఇచ్చే వివిల్స్‌ను వదలడం ద్వారా పరాగ సంపర్కం బాగా జరిగి దిగుబడి పెరుగుతుందన్నారు. మండలంలో సుమారు 500 ఎకరాల వరకు ఆయిల్ పామ్ పంట వేయడం జరిగిందని, ఆసక్తిగల రైతులు ముందుకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మొక్కలపై, డ్రిప్పుపై పంట యాజమాన్యంపై ఇచ్చే సబ్సిడీలను ఉపయోగించుకొని తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను ఆర్జించవచ్చన్నారు. కొత్తగా ఫామాయిల్ సాగు చేసే రైతులకు ఏవైనా సందేహాలు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు మహేష్, సంతోష్, సంధ్య, రైతులు మహిపాల్ రెడ్డి, గౌసుద్దీన్, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేకు పాఠశాలలను మూసి వేయడం తగదు

- టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు తిరుపతి రెడ్డి, జిల్లా అధ్యక్షులు విజయేందర్ రెడ్డిష్



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సమగ్ర సర్వే కొరకు ప్రాథమిక పాఠశాలలను మధ్యాహ్నం పూట మూసివేయడం తగదని టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు జీ. తిరుపతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు సీహెచ్.విజయేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట రూరల్ మండలంలోని వెంకటాపూర్, బుస్సాపూర్, ఇరుకోడు, తోర్నాల, రాఘవపూర్, రావురూకుల, చింతమడక తదితర పాఠశాలల్లో సభ్యత్వ సమస్యల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర సర్వేలో ఆయా గ్రామాల్లో బోధించే ఉపాధ్యాయులందరినీ ఉదయం పూట సర్వేకు ఉపయోగించుకోవాలని కేవలం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు సర్వే డ్యూటీలు వేయడం వలన ప్రాథమిక విద్య కుంటుపడుతుందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల కోసం మధ్యాహ్నం ఇండ్లకు రావాల్సిన పరిస్థితి వస్తుందని వాపోయారు. దివ్యాంగ ఉపాధ్యా యులకు, అనారోగ్య సమస్యలతో బాధపడే ఉపాధ్యాయులకు ఈ సర్వే నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. వెంటనే ప్రభుత్వం గ్రామాలల్లో పనిచేసే ఉపాధ్యాయులందరికీ సర్వే డ్యూటీ వేయా ల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ శాఖ నాయకులు శ్రీనివాస్, రాజు, బాలరాజు, రాజు, పాల్గొన్నారు.

పారుపల్లి పాఠశాలకు కేవీఆర్ ఫౌండేషన్ సహకారం

నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని పారుపల్లి హైస్కూల్ మూడు అంతస్తుల భవనానికి పిల్లలకు ఇబ్బంది కలగకుండా గ్రిల్స్ ఏర్పాటు చేయమని ప్రధానోపాధ్యాయులు కోరడంతో గ్రిల్స్ ఏర్పాటుకు అవసరమైన సామాగ్రిని అందించినట్లు కేవీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ కల్వకుంట్ల వంశీధర్ రావు తెలిపారు. శుక్రవారం పాఠశాలలో ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ ఆయనను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పట్టణంలో జరిగిన పలు వివాహాలకు వంశీధర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కేవీఆర్ ఫౌండేషన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సాగు కాల్వ భూమి అక్రమణ..?



-బోరుబావి తవ్వించారని రైతుల ఆరోపణ

నవతెలంగాణ-బెజ్జంకి

అన్నపూర్ణ జలాశయం నుంచి పంటలకు సాగు నీరందించాలనే సంకల్పంతో గత ప్రభుత్వం దానిని నిర్మించింది. సాగు కాల్వ నిర్మాణానికి రైతుల వద్ద వ్యవసాయ సాగు భూములను ప్రభుత్వం సేకరించి మండలంలోని అయా గ్రామాల శివారుల్లో డీ7 సాగు కాల్వ నిర్మాణం చేపట్టారు. బెజ్జంకి శివారులోని డీ7 సాగు కాల్వ భూమిని అక్రమించి పంక్షన్ హాల్ నిర్మాణదారుడు బోరుబావి తవ్వించారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో సంబంధిత అధికారులకు బోరుబావి తవ్వకంపై ఫిర్యాదు చేశామని కానీ అధికారులు తూతూ మంత్రంగా విచారణ చేపట్టి పంక్షన్ హాల్ నిర్మాణదారుడికి వత్తాసు పలికారని రైతులు అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సాగు కాల్వ భూమి అక్రమణపై విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సాగు కాల్వ భూమి అక్రమించి బోరుబావి తవ్వకంపై అన్నపూర్ణ జలాశయం డీఈఈ దేవేందర్‌ను వివరణ కోరగా సాగు కాల్వ భూమిని మళ్లీ సర్వే చేస్తామని తెలిపారు.

నవతెలంగాణ

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 09 నవంబర్ 2024 | www.navatelangana.com

వరి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



నవతెలంగాణ-జగదేవపూర్

మండలంలో చిన్న కిష్టాపూర్ గ్రామంలో జిల్లా ఏరువాక శాస్త్రవేత్త డాక్టర్ పల్లవి, వ్యవసాయ అధికారి గోవిందరాజులు వరి పంటను పరిశీలించారు. ఈ వరి పంటలో పీఎస్‌బీ వాడడం వలన నేలలో ఉన్న భాస్వరం ఎరువును కలిగించి మొక్క వేళ్ళకు అందజేస్తుంది. దీని వలన రైతులు దుక్కీ, మందు ఖర్చులు తగ్గింపు చేసుకోవచ్చునన్నారు. అలాగే నేలలో ఉన్న బాస్వర ఎరును పూర్తిగా వినియోగించుకోవచ్చును. రైతు పంట వెసుకునేట ప్పుడు తప్పనిసరిగా జీవన ఎరువులను వాడి నేలలో ఉన్న ఎరువులను పంటలకు అందే విధంగా మార్చుకోవాలని తెలిపారు. అలాగే రైతు కమ్మిలి మల్లేశం పండిస్తున్నటువంటి అతిశన్న వరి గింజ రకం ఆర్‌ఎస్‌ఆర్ 31479 కూడా పరిశీలించి ఈ రకం తినడానికి చాలా బాగుంటుందని మార్కెట్లో చాలా డిమాండ్ ఉందని తెలిపారు. ఈ రకం చిరు సంచి రూపంలో దోర్నాల పరిశోధన కేంద్రం నందు లభిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సర్వేకు ప్రజలు సహకరించాలి



నవతెలంగాణ-అక్కన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తు న్నటువంటి సామాజిక సర్వేకు ప్రజలు సహకరించా లని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బానోతు రవీందర్ నాయక్ అన్నారు. శుక్రవారం టీచర్లతో కలిసి ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే చాలా పారదర్శకంగా జరుగుతుందని, ఈ సర్వేకు గ్రామస్తులంతా సహకారం అందించాలని కోరారు. సర్వే చేసిన ఇండ్లకు స్టిక్కర్లు అంటించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్లు ఏ రాధిక, బి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు భూక్యా దామోదర్, గ్రామ సిబ్బంది బాలు, సర్మ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ అందజేత



నవతెలంగాణ-తొగుట

మండలంలోని జప్తి రంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కోదండ కిష్టయ్య గత కొద్దరోజులుగా వెన్నుప ూస నొప్పితో బాధపడు తున్నాడు. ఈ విషయం బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షులు సిలివెరి మల్లారెడ్డి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దృషికి తీసుకెళ్ళాడు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి కిష్టయ్యకు మెరుగైన వైద్యం కోసం రూ. 2 లక్షల ఎల్‌ఓసి చెక్కును బాధితుని కుమారునికి శుక్రవారం అందించారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పేదలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న ఎమ్మెల్యే సహకారం అందిస్తున్నారని చెప్పారు. అడగగానే ఎల్‌ఓసిని అందించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ బక్క కనకయ్య, బీఆర్‌ఎస్ నాయకులు పులిందర్ రెడ్డి, ఐకేపీ సీఏ రవీందర్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-బెజ్జంకి

బెజ్జంకి 33కేవీ మరమ్మతుల పనుల దృష్ట్యా నేడు బెజ్జంకి, తోటపల్లి, దాచారం విద్యుత్ ఉప కేంద్ర పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ సుదీర్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని ఏడీఈ పేర్కొన్నారు.

రెండు నెలల క్రితం ఇంటి నుంచి వెళ్లిన యువకుడు



నవతెలంగాణ-తొగుట

రెండు నెలల క్రితం ఇంట్లో నుంచి వెళ్లిపోయిన యువకుడు ఇప్పటి వరకు ఇంటికి తిరిగి రాని సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శుక్రవారం ఎస్సై రవి కాంతారావు తెలిపిన సమాచారం ప్రకారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఈదుగల్ల మల్లయ్య తన రెండో కుమారుడు ఈదుగల్ల కుమార్ రెండు నెలల క్రితం ఇంట్లో నుంచి వెళ్లిపోయినాడని, ఇప్పటికీ ఇంటికి తిరిగి రాలేదు. తన కొడుకు ఆచూకీ వెతికి పెట్టమని తండ్రి మల్లయ్య దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు. ఈ ఫోటోలో వ్యక్తి ఆచూకీ ఎవరికైనా తెలిసిన క్రింది నంబర్ కు సమాచారం అందించాలని అన్నారు. ఎస్సై సెల్ నెంబర్ 8712667343, తొగుట పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667465

అన్ని వర్గాల భాంధవుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

-సిద్ధిపేట కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ,
-పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు ఇమామ్



నవతెలంగాణ-సిద్ధిపేట

అన్ని వర్గాల బాంధవుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, ఆయన సారథ్యంలో తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతుందని సిద్ధిపేట కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు ఇమామ్ అన్నారు. రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా గవర్నమెంట్ ఆసుపత్రి ముందు రోగులకు పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆలకుంట మహేందర్, సాకీ ఆనంద్, రియాజ్, బుచ్చిరెడ్డి, పయ్యావుల ఎల్లం, ముద్దం లక్ష్మి, బొమ్మల యాదగిరి, షాబుద్దీన్, గ్యదారి మధు, గయాజుద్దీన్, వహాబ్, మిద్దె రవి, అజ్మత్, రాజ్ బహదూర్ రెడ్డి, మంద పాండు, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నంగునూరు

మండలం ఘణపూర్ గ్రామానికి గురుమిండ్ల సదానందం భార్య పద్మ గత రెండేండ్ల నుంచి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ శుక్రవారం ఉదయం మరణించింది. పేద కుటుంబ పరిస్థితి గురించి గ్రామస్తులు కలిసి మాజీ ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డికి తెలిపారు. తక్షణమే స్పందించిన శ్రీకాంత్ రెడ్డి ఫోన్‌లో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు దృష్టికి సమాచారాన్ని చేరవేశారు. మంత్రి స్పందించి వేంటనే పంపిన రూ.5 వేల ఆర్థిక సాయాన్ని మృతుని కుటుంబానికి అందించారు. అదే గ్రామానికి చెందిన సోసైటి డైరెక్టర్ కరెడ్ల వెంకట్ రెడ్డి స్వంతంగా రూ.3 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కరెడ్ల లక్ష్మారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు అల్లూరి విజేందర్ రెడ్డి, సాయిలు, ఘణపురం బాల నరసయ్య కుమ్మరి రఘు, మ్యాకల శ్రీనివాస్, పరమేశ్వర్, పాల్గొన్నారు.

ప్రమాదవశత్తు ట్రాక్టర్ బోల్తా, ఇద్దరికి గాయాలు



నవతెలంగాణ- రాయపోల్

ప్రమాదవశత్తు ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలైన సంఘటన దౌల్తాబాద్ మండలం దొమ్మాట గ్రామంలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన కొమ్ము నరేష్, దేవిగారి బాబు వాళ్ళ వ్యవసాయ పొలం వద్ద నుంచి ఇంటికి తిరిగి వచ్చే క్రమంలో దొమ్మాట గ్రామ సమీపంలోని మూలమలుపు వద్ద ప్రమాదవశత్తు ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదం జరిగిన సమయంలో ట్రాక్టర్ పై నరేష్, బాబు ఇద్దరే ఉన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు కాగా గమనించిన స్థానికులు వెంటనే 108 వాహనానికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న దౌల్తాబాద్ 108 సిబ్బంది ఈఎంటి నవీన్, పైలట్ నర్సింలు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స అందించి క్షతగాత్రులు ఇద్దరిని చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం రేగొండ గ్రామంలో గంగారబోయిన వనేష్ మేనకోడలు వివాహానికి మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పోతారం (జె)తుర్కవానికుంటలో బోడ కనకారెడ్డి నూతన గృహప్రవేశం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మి బీలు నాయక్, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మీ జడ్పీటీసీ భీలు నాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు పెసరు సాంబరాజు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని పలు సమస్యల గూర్చి సమీక్ష

- జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి



నవతెలంగాణ-సిద్ధిపేట కలెక్టరేట్

సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలొని కాన్ఫరెన్స్ హల్‌లో మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, ఆర్‌అండ్‌ఆర్ కాలనీ వాసుల సమస్యలు, గజ్వేల్ రెండు పడక గదుల సమస్యలు, గౌరవెళ్లి రిజర్వాయర్ కాలువల భూ సేకరణ గూర్చి ఆయా రెవెన్యూ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీ వాసుల నష్టపరిహారం, ఓపేన్ ప్లాట్లు అందజేత, ఆర్‌అండ్‌ఆర్‌లో మౌలిక వసతులు కల్పన, గుడి, బడులకు సంబంధిత విషయాల గుర్చి అధికారులకు సూచనలు ఇచ్చారు. జలశయాల నిర్మాణం కోసం భూములు ఇచ్చిన ప్రతి ఒక్కరికి దశల వారిగా న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డిఓలకి సూచించారు. ముఖ్యంగా అత్యవసరము ఉన్న వాటిపై ముందుగా దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. గజ్వేల్ పట్టణంలోని నిర్మించిన రెండు పడకల ఇండ్లను అసలైన లబ్ధిదారులకు మాత్రమే అందించాలి. ఇండ్లలో మల్లన్న సాగర్ నిర్వాసితులు తాత్కాలికంగా నివాసానికి ఉన్న వారిని సంప్రదింపులు జరిపి దస్త్రాలలో పేర్కొన్న విధంగా వారికి రావాల్సిన ప్యాకేజీలు ఇతరత్రా అవసరాలను గుర్చి నోట్ చేసుకుని వారినీ వెంటనే ఖాళీ చేపించేలా చర్యలు తీసుకోవాలని అలాగే కొంత మంది ఇంట్లో సామాను ఉంచి బయట తాళం వేసుకుని వెళ్లిన వారి వివరాలను తెలుసుకోవాలని ఆర్డీఓకి సూచించారు. గౌరవెళ్ళి రిజర్వాయర్‌లో ఆర్‌అండ్‌ఆర్ సమస్యలు సైతం యుద్ధప్రాతిపదికన పూర్తి చెయ్యాలి. అలాగే కాలువల భూసేకరణ కోసం అదనపు సిబ్బందితో వేగంగా పూర్తి చేయ్యాలని ఆదేశించారు. ఈ సమీక్షలో సిద్ధిపేట, గజ్వేల్, హుస్నాబాద్ ఆర్డీఓలు సదానందం, చంద్రకళ, రామ్మూర్తి, ఆయా మండల తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధి రేవంత్ రెడ్డితోనే సాధ్యం

- సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి పూజల హరికృష్ణ



నవతెలంగాణ-సిద్ధిపటరూరల్

తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సాధ్యపడుతుందని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. శుక్రవారం నారాయణరావుపేట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పూజల హరికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారన్నారు. రాష్ట్ర సర్వతాముఖాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూన్న నేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వేళ్లేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బిట్ల శ్రీనివాస్, రాష్ట్ర ఫిషర్మెన్ సెక్రెటరీ గౌటీ బాబేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భాగన్న కరుణాకర్, కాంగ్రెస్ మండల మహిళ అధ్యక్షులు ఉమా, మంద పాండు, వనజ రాజేశం గౌడ్, వెంకట్, రమేష్, కైలాష్, బాలయ్య పాల్గొన్నారు.

సీఎం పుట్టినరోజు సందర్భంగా పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం రామవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు బుక్స్, పెన్స్ అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. గత పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే రైతు, విద్యార్థుల ప్రభుత్వమని, ముఖ్యమంత్రి రేవంత్ పాలనలో బంగారు తెలంగాణ చూడబోతున్నామని తెలియజేశారు. అలాగే విద్యార్థులు బాగా చదువుకొని మంచి స్థాయిలో ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బుర్ర ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ లింగాల కనకయ్య, సీనియర్ నాయకులు పురుషోత్తంరెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీశైలం, బషఉర్, సంపత్, ఉపేందర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

ఉప్పొంగిన అభిమానం

-పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక గుర్తింపు



నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్ర ముఖ్యమంత్రి హెూదాలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుగుతుండడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో అభిమానం ఉప్పొంగింది. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి అధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను బాణసంచాలు కాల్చి అట్టహసంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ హజరై కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ ఇచ్చిన హామీలను ఒక్కోక్కటిగా ప్రణాళికబద్ధంగా అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలు సంయమనం పాటించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. మండల వ్యాప్తంగా అయా గ్రామాల్లో ముఖ్య మంత్రి జన్మదిన వేడుకలు మిన్నంటాయి. మండల ఉపాధ్యక్షులు కర్రావుల శంకర్, మహిళాధ్యక్షురాలు కనగండ్ల జ్యోతి, ఏఎంసీ వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, మండలాధికార ప్రతినిధి జనాగం శంకర్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మధు సూధన్ రెడ్డి, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు హజరయ్యారు.

-ముఖ్యమంత్రి చిత్రపటమందజేత

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని మండల కాంగ్రెస్ అధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డికి అందజేశారు.

-పారిశుధ్య కార్మికులకు ప్రాధాన్యత

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక ప్రాధాన్యతిచ్చి గుర్తింపునిచ్చారు. మండల కాంగ్రెస్ అధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళ పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.

కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలి

- రాయపోల్ ఏపీఎం ఆస కిషన్



నవతెలంగాణ-రాయపోల్

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోని, రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని రాయపోల్ ఐకేపీ ఏపీఎం ఆస కిషన్ అన్నారు. శుక్రవారం మండలం తిమ్మక్ పల్లి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం వాటిని ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యంలో నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని సూచించారు. ఐకేపీ కేంద్రాల్లో రైతులకు అవసరమైన కనీస వసతులను సమకూర్చుకోవాలని సీఎలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ రోజా, సీఏ ఉదయభాను, రైతులు ప్రభాకర్, భగవాన్ రెడ్డి, స్వామి, దుర్గయ్య, మల్లేశం, కనకయ్య, పాల్గొన్నారు.

నిర్ణీత తేమ శాతం ఉన్న వడ్లు తూకం వేయాలి

- ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి హరి చందన
- సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి



నవతెలంగాణ కొమురవెల్లి

వడ్ల కొనుగోలు కేంద్రాల్లో నిర్ణీత తేమశాతానికి వడ్లను తూకమేయాలని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి హరిచందన సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. శుక్రవారం కొమురవెల్లి మండలంలోని మర్రి ముచ్చాల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి వరి ధాన్యం వచ్చిన వెంటనే తేమ శాతాన్ని పరిశీలించి ప్రభుత్వం నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే తూకం వేసి మిల్లులకు పంపించి త్వరగా రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. రైతులకు కావలసిన టార్పాలిన్లు, త్రాగునీరు, ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ కుమార స్వామి, ఏపీఎం శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

త్వరలోనే కోర్టు కార్యకలాపాలు ప్రారంభమవుతాయి

- బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే చేర్యాలకు కోర్టు మంజూరు
- సిబ్బందిని కేటాయించడం శుభపరిణామం
- జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

త్వరలోనే కోర్టు కార్యకలాపాలు ప్రారంభమవుతాయని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. చేర్యాల పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్ వాషింగ్ సెంటర్‌ను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే చేర్యాల ప్రాంతానికి కోర్టు మంజూరు అయిందని, సిబ్బందిని కేటాయించడంలోనే ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేసిందని అన్నారు. చేర్యాల పాత నియోజక వర్గ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకునే గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే కోర్టు మంజూరు చేస్తూ నిధులు కేటాయించి భవన నిర్మాణం మరమత్తులు చెపించారని, ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం మారడంతో కోర్టు కార్యకలాపాలు ప్రారంభం ఆలస్యం అయ్యిందన్నారు. కోర్టు విషయమై పలుమార్లు సీఎంవో కార్యాలయ అధికారులతో మాట్లాడనని అన్నారు. సిబ్బందిని కేటాయిస్తూ జీవో జారీ చేయడం శుభపరిణామని అన్నారు. అనంతరం చేర్యాల మండలం వేచరేణి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పర్వాటకం ధర్మారెడ్డి గురువారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప, వైస్ చైర్మెన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కర్ణకర్, బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డాక్టర్ గదరాజు చందు, జింకల పర్వతాలు యాదవ్, యూత్ నాయకులు శివగారి అంజయ్య పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటును అడ్డుకుంటాం

- చౌటపల్లి రైతులు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని చౌటపల్లి గ్రామ శివారులో 312 సర్వే నెంబర్‌లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కలెక్టర్, మనుచౌదరిలు కలిసి భూములు సేకరించాలని రెవెన్యూ అధికారులకు గురువారం ఆదేశించారు. ఇట్టి విషయాన్ని పురస్కరించుకొని శుక్రవారం గ్రామంలోని 312 సర్వే నెంబర్‌లో గల కొంతమంది రైతులు ఇండస్ట్రియల్ పార్కు వద్దని ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్నేళ్ల క్రితం ప్రభుత్వం మాకు ఆ భూములకు పట్టాలు ఇచ్చిందని, ఇందులో చాలామందికి 5 గుంటల నుంచి 20 గుంటల వరకు భూమి మాత్రమే ఉందని, దాన్ని సాగు చేసుకుంటూ ఎన్నో ఏళ్ల నుంచి మేము బతుకుతున్నామని తెలియజేశారు. త్వరలో కొత్తపల్లి నుంచి జనగామ వరకు నాలుగు వరసల రహదారి సాంక్షన్ అయినందున ఇట్టి భూముల్లో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలనుకుంటున్నామని తెలియజేశారు. ఒకవేళ ఇండస్ట్రీయల్ పార్కుకు ఇస్తే 150 కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని, అలాగే పార్కు వల్ల వాయు కాలుష్యం ఏర్పడి గ్రామస్తులు అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉందని తెలియజేశారు. ఇట్టి పార్కును ఈ ప్రాంతంలో కాకుండా అక్కన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరారు. మా మన్నన కాదని పార్కు కోసం అధికారులు భూములు సర్వే చేస్తే అడ్డుకునేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు కే రమేష్, ఎల్లయ్య, కే దేవమ్మ, భూమయ్య వెంకటయ్య, శ్రీనివాస్, రమేష్, రాజేందర్, యాదగిరి, బీ.కొమురయ్య, తదితరులు, పాల్గొన్నారు.

ఏడాది గడిచినా పాలన పైన పట్టులేని ముఖ్యమంత్రి

- శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి



నవతెలంగాణ-చేర్యాల

ఏడాది గడిచిన రాష్ట్ర ముఖ్యమంత్రికి పాలనపై పట్టులేదని తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. మండలం ఆకునూరు గ్రామంలో నిర్మించే వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీ మహామ్మాయి దేవాలయ నిర్మాణాల పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తూ కాంగ్రెస్ నాయకులు రాక్షసానందం పొందుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రితో సహా మంత్రులందరూ ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తూ ప్రజలను భయపెట్టే విధంగా మాట్లాడుతున్నారని, ప్రజా పాలన అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ప్రజాసమస్యలను గాలికొదిలి ప్రతిపక్ష నాయకులనే లక్ష్యంగా చేసుకొని బాంబులు పేలుతాయని, అరెస్టుల చేస్తామని బెదిరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పదేండ్లు సుస్థిర పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు సృష్టించి అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, ఉల్లెంగల ట్రస్టు చైర్మెన్ ఉల్లెంగల పద్మ-ఏకానందం, ఏఎంసీ మాజీ చైర్మెన్ సుంకరి మల్లేశం, మల్లేష్ యాదవ్, టీ వీ.నారాయణ, పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- పశువైద్యాధికారి డాక్టర్ సయ్యద్



నవతెలంగాణ- రాయపోల్

పశుగణాభివృద్ధి కోసం పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ అన్నారు. శుక్రవారం మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో పశు గణాభివృద్ధి సంఘం, పశుసంవర్ధక శాఖ వారు సంయుక్తంగా ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పశు గణాభివృద్ధి చేయడం కోసం పశువుల ఆరోగ్యంగా ఉండటం కోసం ఉచిత పశు వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని, పశువులకు ఎలాంటి జబ్బులు ఉన్న చికిత్స జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ శిబిరంలో 15 పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు, రెండు పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు, నాలుగు పశువులకు పెద్ద సూదులు,16 పశువులకు సాధారణ చికిత్సలు,15 దూడలకు నటల నివారణ మందులు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏ జస్పాల్ సింగ్, వీఏ షకీల్, వీఏ బాలకృష్ణ, నరేష్, గోపాలమిత్ర సూపర్వైజర్ భాస్కర్ గౌడ్, గోపాలమిత్రులు హర్షద్, ఫయాజ్, స్వామి, పాడి రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు ఐక్యతతో ముందుకు సాగాలి

- సిద్దిపేటలో సీఎం క్రికెట్ ట్రోఫీని ప్రారంభించిన మైనంపల్లి



నవతెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ నాయకులు ఐక్యతతో ముందుకు సాగాలనీ మైనంపల్లి హనుమంతరావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ మైదానంలో ఏర్పాటు చేసిన సీఎం క్రికెట్ ట్రోఫీని సిద్దిపేట ఇంచార్జి పూజల హరికృష్ణ, గడ్డం శ్రీనివాస్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని ప్రతి క్రీడాకారుడు ఓటమిని గెలుపుకు నాందిగా భావించాలని తెలిపారు. సీఎం క్రికెట్ ట్రోఫీలో మొత్తం 250 టీంలతో 60 రోజులపాటు జరుగుతుందని ఫైనల్ మ్యాచ్ సంక్రాంతికి ఉంటుందని తెలిపారు. సిద్దిపేట గడ్డ పై 40 ఏండ్లుగా రాజకీయం చేస్తున్న నాయకులు కాంగ్రెస్ పార్టీలో తమలో తమకే పంచాయతీలు పెట్టేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని మనమంతా ఒక తాటి పైకి వచ్చి కాంగ్రెస్‌లో ఎలాంటి విభేదాలకు తావు లేకుండా చూడాలని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ట్రోఫీకి రాబోయే రోజుల్లో ఇక్కడున్న వారి నుంచి సమస్యలు ఎదురవుతాయని వాటిని కార్యకర్తలు నాయకులు ఎదుర్కోవాల్సిందిగా సూచించారు. ఈ ట్రోఫీని ప్రారంభించడానికి అన్ని రకాలుగా గడ్డం శ్రీనివాస్ కృషి చేశారని వారికి అభినందనలు తెలిపారు. పూజల హరికృష్ణ నాయకత్వంలో ఎలాంటి విభేదాలు రాకుండా అందరూ కలిసి పనిచేసే విధంగా ముందుకు రావాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో చిన్న, పెద్ద అంటూ అభిప్రాయాలు ఉంటే ముందస్తుగానే పార్టీని విడిచి వెళ్లిపోవచ్చని హెచ్చరించారు. గెలుపోటములకు ఒక ఓటే తేడా అని దానిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాడూరి శ్రీనివాస్ గౌడ్, గంప మహేందర్, గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి, యాదగిరి, రియాజ్, అత్తూ ఇమామ్, కౌన్సిలర్ శ్రీదేవి, ముద్దం లక్ష్మి పాల్గొన్నారు.

నవవధువుకు పుస్తె మట్టెలు అందజేసిన బీఆర్‌ఎస్ నాయకులు



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన సుర్వీ విజయ-బద్రయ్యల కూతురు కీర్తన వివాహానికి పుస్తే మట్టెలను బీఆర్‌ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, తరపున బీఆర్‌ఎస్ నాయకులు పాపోల్ల రా జు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాటపోల్ల బాబు, కరుణాకర్, తదితరు లున్నారు.

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 09 నవంబర్ 2024 | www.navatelangana.com

ఎస్టీయూటీఎస్ మండల కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-జహీరాబాద్ : జహీరాబాద్ మండల ఎస్టీయుటిఎస్ 2024-25 సంవత్సరానికి సంబంధించి శుక్రవారం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో ఎవరు కూడా పోటీకి ముందుకు రాకపోవడంతో మండల అధ్యక్షుడిగా మొహమ్మద్ అబ్దుల్ మజీద్, మండల ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ సమిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన మండల ఎస్టీయూటిఎస్ అధ్యక్షుడు మజీద్, అబ్దుల్ సమి మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంతో పాటు అంకిత భావంతో సేవ చేస్తామని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్య అంశంగా పని చేసి వారి నమ్మకాన్ని నిలబెడతామన్నారు. ఎన్నికైన కమిటీ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. మండల అధ్యక్షులు ఎంఏ మాజిద్, జనరల్ సెక్రెటరీగా అబ్దుల్ సమీ, గౌరవాధ్యక్షులుగా సయ్యద్ హిసామొద్దిన్ ఖాద్రి, ఉపాధ్యక్షులుగా మారుఫ్ అలీ, ఆర్థిక కార్యదర్శిగా యాదుల్లా హుస్సేన్, జాయింట్ సెక్రటరీగా లయాక్ అహ్మద్, జిల్లా కౌన్సిలర్‌గా షేకీల్ అహ్మద్, మిర్జా ఖలీద్ బెగ్, మహమ్మద్ రియాజ్ అహ్మద్ ఖాన్, మహిళా కన్వీనర్‌గా మినహాజ్ నాజిమ, జిల్లా మైనారిటీ కన్వీనర్ గా ఎం ఎ జలీల్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా అబ్దుల్ సమద్ ను ఎన్నుకోవడం జరిగింది.

గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

నవతెలంగాణ-న్యాల్‌కల్ : జహీరాబాద్‌లో వేమరెడ్డి కాలనీలో న్యామతబాద్ గ్రామ నాయకులు అప్పారావు పాటిల్ నూతన గృహప్రవేశ వేడుకలకు పలు పార్టీల నాయకులు హాజరయ్యారు. నూతన గృహప్రవేశ వేడుకల్లో అప్పారావు పాటిల్‌కు శుభకాంక్షలు తెలిపారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, పలువురు పార్టీల నాయకులు తన్వీర్, నరోత్తమ్, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, గౌసోద్దిన్, బలవంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా తెలంగాణ అభివృద్ధి ప్రదాత రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు


సిద్దిపేట


నంగునూరు


వర్గల్


అక్కన్నపేట


మద్దూరు


మర్కుక్


కొండపాక


చేర్యాల


బెజ్జంకి


హుస్నాబాద్‌రూరల్


దుబ్బాకరూరల్


జగదేవపూర్


గజ్వేల్


తొగుట


తొగుట


రాయపోల్


రాయపోల్


మిరుదొడ్డి


మిరుదొడ్డి


మిరుదొడ్డి


అమీన్‌పూర్


ఐడీఏ బొల్లారం


న్యాల్‌కల్

నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్రంలో చారిత్రత్మక నిర్ణయాలతో, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, రాష్ట్ర ప్రజలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ, సేవలందిస్తున్న జనం మెచ్చిన ప్రజ నాయకుడు రేవంత్ రెడ్డి అని టీపీసీసీ మెంబర్ దరిపల్లి చంద్రం అన్నారు. శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలు అమలు చేస్తామని మాట ఇచ్చి, నేడు రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ, రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్, రాజు కిరణ్, రఘు, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు: నంగునూరు మండల కేంద్రంలో శుక్రవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా కులమత బేధాలు, ఎలాంటి పక్షపాతం లేకుండా అందరికి విద్య, వైద్యం, ఉద్యోగ రంగాల్లో సామాజిక సమానత్వాన్ని పాటిస్తూ అందరి వాడైయ్యారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆ దేవుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు తప్పెట శంకర్, ప్రధాన కార్యదర్శి ముత్యాల యాదగిరి, కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షులు బాగు శ్రీకాంత్ యాదవ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాగుల కృష్ణ, కాంగ్రెస్ మండల యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ దేవులపల్లి రాజు, దాసరి కిషన్, తుపాకుల శ్రీనివాస్, రాములు, చేర్యాల బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

వర్గల్: రాష్ట్రంలో సాహసోపేత నిర్ణయాలు సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యపడుతుందని వర్గల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అట్ల సందీప్ రెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్ స్పష్టం చేశారు. శుక్రవారం వర్గల్ మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రూ.2 లక్షల రుణమాఫీ చేయగా, కుల గణన చేపట్టి దేశంలోనే ఆయన ఆదర్శ సీఎంగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. అంతే కాకుండా మూసీ ప్రక్షాళనతో రంగారెడ్డి, హైదరాబాద్, నల్లగొండ తదితర జిల్లాలకు సాగునీరు అందనుండగా, హైడ్రాతో అక్రమ నిర్మాణాలు తొలగిస్తున్న ఘనత కాంగ్రెస్ సర్కార్ కే దక్కిందని అన్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ.500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీ, పేద గృహ వినియోగదారులకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ తదితర సంక్షేమ పథకాలు వర్తింపజేస్తుండగా, త్వరలోనే రూ.5 లక్షల వ్యయంతో సొంతింటి కల నెరవేర్చనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు గోపాల్ రెడ్డి, లక్ష్మీనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు బాల్రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు వహీద్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కిషన్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ రమేష్ ముదిరాజ్, నాయకులు గజ్వేల్ ప్రవీణ్ గౌడ్, కటకం వెంకటరమణ, శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, పొన్నాల నర్సారెడ్డి, భాస్కర్ గౌడ్, బచ్చు జగన్, రామచంద్రం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

అక్కన్నపేట : అక్కన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం అంబేద్కర్ కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పేదలకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం ఐలయ్య మాట్లాడుతూ దొర గడీలను బద్దలు కొట్టి తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. బడుగు వర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు. అయన నిండు నూరేళ్లు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు మల్లారెడ్డి, సొసైటీ వైస్ చైర్మెన్ ముకుంద రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు చింతల బాలరాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులు అక్బర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుజాత, మాజీ సర్పంచ్ కాశబోయిన, ఎల్లయ్య, వీరన్న నాయక్, మాజీ ఎంపీటీసీ మ్యాక రమేష్, సంపత్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నకీర్తి మునిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: మద్దూరు మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి, జన్మదిన వేడుకలను చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కామిడీ జీవన్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ మండల అధ్యక్షులు మేక మల్లేశం, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ముస్త్యాల మనోహర్, ప్రధాన కార్యదర్శి వుట్ల శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి బూరుగు శంకర్ గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ కాటం బాలయ్య గ్రామ శాఖ అధ్యక్షులు ఎఫ్ఎం షౌకత్ అలీ, బొంగరం శేఖర్ రెడ్డి, నాయకులు తాజ్ మహమ్మద్, కనక చంద్రం, రాంబాబు, కిషోర్, నవీద్, తదితరులు పాల్గొన్నారు.

మర్కుక్: సీఎం రేవంత్ జన్మదిన వేడుకల మండల కేంద్రమైన మర్కుక్‌లో కాంగ్రెస్ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ అధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యాక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్, పాములపర్తి మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డితో కలసి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని చేబర్తి అంగనవాడీ కేంద్రంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యాక్షులు ర్యాకం యాదగిరి అధ్వర్యంలో సీఎం జన్మదిన వేడులను చిన్నారుల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పత్తి నర్సింలు, వనం అంజనేయులు, గోవర్ధన్ రెడ్డి, ఉప్పరి నర్సింలు, నాగిరెడ్డి, మాడమైన కిష్టయ్య, జైపాల్ రబాల్, తిరుపతి రెడ్డి, తదితరులున్నారు.

కొండపాక : సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాసరి లింగారావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దుద్దెడలోని స్వయంభుశంబు దేవాలయంలో పూజలు నిర్వహించి వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు కొయ్యడ వెంకటేశం గౌడ్, సుదర్శన్, యూత్ అధ్యక్షులు బట్ట పరుశరాములు, ఎస్సీ సెల్ మల్లికార్జున్, ఎర్పుల మల్లేశం, మల్లికార్జున్, దుద్దెడ మాజీ సర్పంచ్ మహాదేవ్, పీఏసీఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ చిన్న శ్రీను, శ్రీకాంత్, పెరుగు తిరుపతి వెలికట్ట మహేష్, మెరుగు ప్రభాస్, అడ్వకేట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల: సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని పాత బస్ స్టాండ్ వద్ద కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ డైరెక్టర్లు, మహిళా నాయకులు, యూత్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బెజ్జంకి: సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో పలువురు కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం ప్రత్యేక అర్చన, నారికేలఫల నివేదన పూజలు నిర్వహించారు. దోనే వెంకటేశ్వర రావు, మనాల రవి, మైల ప్రభాకర్, బుర్ర రవి పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం హుస్నాబాద్ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. డైట్ కాస్మోటిక్ ఛార్జీలు 40శాతం పెంచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బంక చందు, కౌన్సిలర్ చిత్తారి పద్మ చిత్తారి రవీందర్, హసన్, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకరూరల్ : సీఎం రేవంత్ రెడ్డి 55వ జన్మదిన సందర్భంగా అక్బర్ పేట-భూంపల్లి మండల పరిధిలోని పోతారెడ్డిపేటలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న గొప్ప నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడారు. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత రెండో ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ రాష్ట్ర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్న నాయకుడు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని వేడుకుంటున్నామన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేడురు దయాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చంద్ర సాగర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బెస్త రమేష్, నవీన్, బోయిని పరశురాములు, మహిపాల్ యాదవ్, మ్యాదరి కిషోర్, కర్రోల్ల చిన్న కాళిదాసు, మాష్టి సిద్ధిరాములు, ఊప హేమలత, శ్యామల తదితరులున్నారు.

జగదేవపూర్: మండల కేంద్రంలో గల స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు కేసిరెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతకుముందు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేక్ కాట్ చేసి సంబురాలు చెసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ చైర్మెన్ నరేందర్ రెడ్డి, పీర్లపల్లి తాజామాజీ ఎంపీటీసీ మహేందర్ రెడ్డి, జగదేవపూర్ మాజీ సర్పంచ్ కర్ణాకర్, మాజీ కొండపోచమ్మ చైర్మెన్ మల్లేశం, జగదేవపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు నర్సింహారెడ్డి, యూత్ అధ్యక్షులు వెంకటేష్, మైనార్టీ నాయకులు మునీర్ అజీజ్, కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ : గజ్వేల్ పట్టణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోగజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మెన్ భాస్కర్‌లు పాల్గొన్నారు. అనంతరం గజ్వేల్ పట్టణంలో వారు వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తాలో కేక్ కట్ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పతిహ్యా కార్యక్రమాలు నిర్వహించారు.

తొగుట: మండల పరిధిలోని తుక్కాపూర్ ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద సోషల్ మీడియా మండల కన్వీనర్ చిక్కుడు స్వామి, గ్రామ కార్యదర్శి చిక్కుడు గోపాల్ రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వీవో బరెంకల లక్ష్మి, భవాని రేణుక తది తరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షులు అక్కం స్వామి : సీఎం నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు అక్కం స్వామి, మాజీ ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మహానంది శ్రీశైలం దేవాలయాలలో ప్రత్యేక పూజ లు నిర్వహించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉల్లెం గల సాయి ముదిరాజ్, లింగాల స్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ అల్వాల కృష్ణ తదితరులు ఉన్నారు.

రాయపోల్ : తెలంగాణ అభివృద్ధి ప్రదాత రాష్ట్ర పునర్నిర్మాణంగా లక్ష్యంగా ముందుకు సాగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించామని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో సీఎం జన్మదిన వేడుకల్లో పాల్గొని కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంను పదేండ్లు పాలించిన కేసీఆర్ రాష్ట్ర భ్రష్టు పట్టించారని, అలాంటి సమయంలో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలందరూ అండగా నిలవాలన్నారు. ఆయన సారథ్యంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పడాల రాములు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బండారు లాలు, మాజీ సర్పంచ్ అది వేణుగోపాల్, నాయకులు స్వామి, మల్లారెడ్డి, మల్లేశం, లలిత కృష్ణ, మహేష్, అంజనేయులు గౌడ్, ప్రవీణ్, నర్సింలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య : రాష్ట్రంలో నియంత కేసీఆర్ పాలనకు చరమగీతం పాడి ప్రజా పాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, మండల అధ్యక్షులు అప్పటి సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆరు గ్యారెంటీలు పథకాల ప్రవేశపెట్టి ప్రజా పాలన అందించడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత సిఎంది అన్నారు. రాష్ట్ర ప్రజల ఆశీర్వాదం సీఎంపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పడాల రాములు, దౌల్తాబాద్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బండారు లాలు, నాయకులు మల్లారెడ్డి, వడ్డేపల్లి నర్సింలు, అనిల్ గౌడ్, కొంగరి దయాకర్, లక్ష్మారెడ్డి, దుర్గ ప్రసాద్, గొల్లపల్లి మహేష్, మల్లేశం,డాక్టర్ శీను, తదితరులు పాల్గొన్నారు.

మిరుదొడ్డి : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి మరువలేనిదని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ నాయకులు వెంకట్ స్వామి గౌడ్ అన్నారు. అక్బర్ పేట-భూంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పది నెలల్లో 65 వేల ఉద్యోగాలను యువతకు కల్పించిందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యావ్యవస్థ పటిష్టత కోసం ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీధర్, సుమలత, మల్లగౌడ్, వెంకట్ గౌడ్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజేశం ఆధ్వర్యంలో: పేదల పెన్నిదిగా పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నాడని మాజీ ఎంపీపీ గజ్జల సాయిలు అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజేశం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దుబ్బాక నియోజకవర్గం ప్రజల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుల విమర్శలకు భయపడకుండా రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుదర్శన్, హర్షద్, కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నై భూపాల్ గౌడ్, మహేష్, సుదర్శన్, అల్లిబిల్లి కుమార్, మల్లుపల్లి మహేష్, సుదర్శన్ హర్షత్, తదితరులు పాల్గొన్నారు.

అక్బర్‌పేట-భూంపల్లి మండలంలో : ప్రజా నాయకుడు, పేదల పెన్నిధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి చేస్తున్న సేవలు మరువలేనివని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజబింకారి అశోక్ అన్నారు. శుక్రవారం అక్బర్ పేట-భూంపల్లి మండలం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత రేవంత్ రెడ్డికే సాధ్యమైందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రైతుకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి నేడు రేవంత్ రెడ్డిలతోనే సాధ్యమైతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అమీన్‌పూర్

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సీఎం రేవంత్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలను మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులందరూ పెద్ద ఎత్తున హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఒంటి చేత్తో అధికారంలోకి తీసుకువచ్చి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలకనుగుణంగా ఎన్నో అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను సమానంగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాల్లో అగ్ర భాగాన నిలబెడుతున్నారని కొనియాడారు. ఏకకాలంలో రూ.2 లక్షల రైతు రుణమాఫీ, దశాబ్ద కాలంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతిష్టాత్మకంగా కులగణన సర్వే చేపట్టడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోవడం సీఎం రేవంత్ రెడ్డికి చెల్లిందన్నారు. ఆ భగవంతుడు ఆయనకు పూర్తి శక్తి సామర్థ్యాలను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున దేవస్థానం ఆలయ చైర్మన్ బైస సుధాకర్ యాదవ్, పార్టీ ప్రధాన కార్యదర్శులు దండు రమేష్ యాదవ్, కుమ్మరి మహేష్, మహమ్మద్ సలీం, మాజీ వార్డు సభ్యులు పెద్ద బానోళ్ల ప్రకాష్, గోపాల్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు లక్ష్మీకాంతరావు, గొల్ల మల్లేష్ యాదవ్, ఎల్లస్త్రి మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిక్షపతి, ఈశ్వర్ రెడ్డి, చుక్కారెడ్డి, సురేష్ నాయక్, బిల్లి శ్రీనివాస్ యాదవ్, బైసా కృష్ణ, మస్తాన్ నాయుడు, ఉమా శంకర్, అమీన్పూర్ శ్రీనివాస్, శంకర్, సిద్ధు, ఉస్కెబాయ్ సాయి, మోహన్ రెడ్డి, కృష్ణ, శరత్, వెంకట్, రామచంద్ర రెడ్డి, వెంకటేశ్వరరావు, ఖైరుద్దీన్ గౌరయ్య, ఫణీ, రేవంత్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ వద్ద కౌన్సిలర్ చంద్రారెడ్డి, మున్సిపల్ శాఖ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి'ల ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పరిపాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాలమ్మ నరసింహారాజు, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు, చంద్రారెడ్డి, చక్రపాణి, విఠల్ చారీ, రమేష్ రెడ్డి, మధుకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ధర్మ రావు, బషీర్, ఇమ్రాన్, శంకర్, సతీష్, సోహైల్, నవీన్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-న్యాల్‌కల్

సీఎం రేవంత్ రెడ్డి జన్మదినాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలంలో ఘనంగా నిర్వహించుకున్నారు ముంగి, మిర్జాపూర్ (బి) ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసి, ముఖ్య చౌరస్తాల్లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కిరణ్ కుమార్ గౌడ్, నాగిరెడ్డి, హద్నూర్ మధుసూదన్, ముంగి శ్రీనివాసరెడ్డి, గోపాల్ రెడ్డి, యునుస్, ప్రణీత్, సందీప్, పలువురు కార్యకర్తలు ఉన్నారు.